మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :316 ఎడిటర్: గొడిశాల సోమయ్య బుధవారం 16-04-2025 పేజీలు :8 వెల : 3 రూ

## అలా మాట్లాడితే సహించేది లేదు..



కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ క్లాస్ తీసుకున్నారు. ఎవరికి వాళ్లు ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే సహించేది లేదని స్పష్టం చేశారు. ఎవరు ఏం మాట్లాడినా అంతా రికార్డవుతుందన్నారు. కొందరు ప్రభుత్వంపై నెగిటివ్ ప్రచారం చేస్తుంటే ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. పలువురు ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కే పరిమితమవుతున్నారన్నారు. మంత్రి పదవులు అంశం అధిష్ఠానం చూసుకుంటుందన్నారు. సంక్షేమపథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం రేవంత్ ఎమ్మెల్యేలకు సూచించారు. తెలంగాణ పథకాలతో మోదీ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని.. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు. కంచ గచ్చిబౌలి భూములపై ఏఐతో అబద్ధపు ప్రచారం చేశారన్నారు. ప్రభుత్వంపై బీజేపీ, బీఆర్ఎస్ విష ప్రచారం చేస్తున్నాయని సీఎం అన్నారు. సీఎల్పీ సమావేశంలో ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంపై కాంగ్రెస్ శ్రేణులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఏప్రిల్16 నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో పర్యటించేలా ప్లాన్ చేసుకోవాలని సూచించారు. గతంలో రూ.2లకే కిలో బియ్యంతో పాటు ఇప్పుడు సన్నబియ్యం పంపిణీ ప్రజల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. ఇక 'భూభారతి' పోర్టల్‌ను రైతులకు మరింత చేరువ చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే ఇందిరమ్మ ఇళ్ల పథకం ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వేగంగా అడుగులు

రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వేగంగా అడుగులు పడుతున్నాయి. సొంతింటి కలను సాకారం చేయాలనుకుంటున్న పేదలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తాజాగా తీపి కబురు చెప్పింది. ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద తొలి దశ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం (ఏప్రిల్ 15) రోజు ఘనంగా ప్రారంభించారు. శంషాబాద్‌లోని నోవాటెల్ హొటల్‌లో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ శాసనసభాపక్ష సమావేశంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మొదటి విడత చెక్కులను అందజేశారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారుల్లో రంగారెడ్డి, సూర్యాపేట, ఖమ్మం, వికారాబాద్, మహబూబ్ నగర్, సిద్దిపేట జిల్లాల వాసులు ఉన్నారు. దేవరకద్ర నియోజకవర్గానికి చెందిన తెలుగు లక్ష్మి అనే లబ్ధిదారురాలు ఈ పథకం కింద మొట్టమొదటి బిల్లు కింద లక్ష రూపాయల చెక్కును అందుకున్నారు. మరికొంతమంది అర్హులైన పేదలకు కూడా ఈ కార్యక్రమంలో లక్ష రూపాయల చొప్పున తొలి విడత ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఒక్కొక్క లబ్ధిదారునికి మొదటి విడతగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఒక్కొక్క లబ్దిదారునికి ప్రభుత్వం మొత్తం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని పలు విడతల్లో అందజేయాలని నిర్ణయించింది. ఇందులో భాగంగానే తొలి విడతగా లక్ష రూపాయలు అందజేసింది. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుపేదలు సొంత ఇంటి కలను సాకారం చేసుకుంటారని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేస్తోంది

## ఈడీ ఛార్జ్‌షీట్లో సోనియా, రాహుల్ పేర్లు




న్యూఢిల్లీ, ఏప్రిల్ 15: నేషనల్ హెరాల్డ్ కేసులో మంగళవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన ఛార్జ్‌షీట్‌లో కాంగ్రెస్ ఎంపీలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతోపాటు ఆ పార్టీ విదేశీ విభాగం చీఫ్ శ్యామ్ ప్రిట్రోడా పేరును చేర్చింది. అయితే ఈ ఛార్జ్‌షీట్‌లో సోనియా, రాహుల్ పేర్లు చేర్చడం ఇదే తొలిసారి. హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో సంబంధమున్న మనీ ల్యాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో వ్యాపారవేత్త, ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాను ఈడీ సోమవారం ప్రశ్నించింది. ఈ ఘటన చోటు చేసుకొన్న కొన్ని గంటలకే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. ఈ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 25వ తేదీన జరపాలని ఈడీ ప్రత్యేక కోర్టు నిర్ణయించింది. 2012లో నేషనల్ హెరాల్డ్‌పై బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన ఫిర్యాదుతో

2లో

## సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం..

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తృటిలో ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్ హొటల్?లో రేవంత్ రెడ్డి ఎక్కిన లిఫ్ట్‌లో స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఓవర్ వెయిట్‌తో ఉండాల్సిన ఎత్తు కంటే లిఫ్ట్ లోపలికి దిగిపోయింది. దీంతో సీఎం రేవంత్ రెడ్డి సహా అధికారులు, సిబ్బంది ఆందోళన చెందారు. ఏం జరుగుతుందో అర్థంకాక కాసేపు అయోమయానికి గురయ్యారు. అనంతరం పెద్ద ప్రమాదం ఏమీ లేదని తెలుసుకుని లిఫ్ట్ నుంచి బయటకు వచ్చేశారు. అనంతరం మరో లిఫ్ట్‌లో ముఖ్యమంత్రిని అధికారులు తరలించారు. సీఎల్పీ సమావేశం సందర్భంగా నోవాటెల్ హొటల్ వద్దకు సీఎం రేవంత్ రెడ్డి చేరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్‌లు, కొంతమంది ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రికి ఆహ్వానం పలికి హొటల్ లోపలికి తీసుకెళ్లారు. అయితే పైఅంతస్తుకు వెళ్లే క్రమంలో 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో రేవంత్ రెడ్డితోపాటు 13 మంది ఎక్కారు. దీంతో లిఫ్ట్ ఉండాల్సిన స్థానం కంటే కిందికి కుంగిపోయింది. వెంటనే అలారం మోగడంతో అధికారులు, హొటల్ సిబ్బంది అప్రమత్తం అయ్యారు. హుటాహుటిన లిఫ్ట్ వద్దకు పరుగులు పెట్టారు. అనంతరం సీఎం సహా అందరినీ లిఫ్ట్ నుంచి బయటకు తీసుకువచ్చారు. అనంతరం మరో లిఫ్ట్‌లో సమావేశం జరుగుతున్న సెకండ్ ఫ్లోర్‌కు తీసుకెళ్లారు. రేవంత్ రెడ్డి ప్రమాదం నుంచి తప్పించుకోవడంతో ఎమ్మెల్యేలు, అధికారులు, హొటల్ సిబ్బంది అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## తెలంగాణలో పొలిటికల్ వార్..



ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్‌తో చల్లబడిన చర్చ..దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలతో మరోసారి వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వాన్ని కూల్చేయాలని వ్యాపారులు, రియల్టర్లు కోరుకుంటున్నారంటూ ఆయన అన్న ఒకే ఒక్క మాట ప్రస్తుతం తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై అటు కాంగ్రెస్ నేతలు కన్నెర్ర చేస్తున్నారు. కేసీఆర్ మాటలే కొత్త ప్రభాకర్ నోటి నుంచి వచ్చాయని%ొ%ప్రభుత్వాన్ని పడగొడుతుంటే చూస్తూ కూర్చోవడానికి చేతగానివాళ్లెవరూ లేరంటూ కాంగ్రెస్ నేతలు హెచ్చరిస్తున్నారు. ఇక కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలకు

2లో

## సరస్వతి పుష్కరాలు.. ఎప్పటి నుంచంటే..

హైదరాబాద్, ఏప్రిల్ 15: ఈ ఏడాది సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. ఇది మే 15 నుంచి 26వ తేదీ వరకు ఈ పుష్కరాలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్‌ను తెలంగాణ దేవాయదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. పుష్కరాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. అలాగే ఈ పుష్కరాల యాప్‌ను మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేశారు. అనంతరం మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం యాదగిరి గుట్ట మినహా మిగతా దేవాలయాలను నిర్లక్ష్యం చేసిందంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. రూ. వంద కోట్లు దాటిన ఆలయాలను పాలక మండలి కిందకు తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. అలాగేటెంపుల్ టూరిజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే ఈ

2లో



## రేవంత్ సర్కార్‌పై కేంద్ర మంత్రి షాకింగ్ కామెంట్స్



హైదరాబాద్: తెలంగాణలో భూముల అమ్మకాల ద్వారా పరిపాలన చేయాలని చూస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మద్యం, భూములు అమ్మడం ద్వారా నిధులు రాబట్టి పరిపాలన చేయాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఇంట్లో ఉన్న చెట్టు కొట్టాలన్న జీహెచ్ఎంసీలో పర్మిషన్ తీసుకోవాలని.. అలాంటి హెచ్‌సీయూలో చెట్లను ఎలా కొట్టారని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం కన్జర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంగించిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏ రాష్ట్రంలోనూ భూములు అమ్మలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక త్వరలో ఉంటుందని.. ఈ విషయంలో మీడియాకు ఎక్కువ ఆత్మ్రుత ఉందన్నారు. తమకు , తమ పార్టీ కార్యక్రమాలు అన్ని సమగ్రంగానే జరుగుతున్నాయని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.ఏఐడీఎంకేతో గతంలో బీజేపీకి పొత్తు ఉండేదని.. ఇప్పుడు దాని పునరుద్దరణ జరిగిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. అన్నామలైకి జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవకాశం ఇస్తారని అన్నారు. నియోజకవర్గ పునర్విభజనపై మోదీ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. బీజేపీకి సౌత్‌లో బలపడాలని ఉంటుంది కదా అని అన్నారు. తాము ఎందుకు సౌత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటామని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ

2లో

## 3 లక్షల ఉద్యోగాలే లక్ష్యం!

2030 నాటికి రాష్ట్రంలో 200 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్-%ూ% కమర్షియల్ స్పేస్ అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పెట్టుకున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రకటించారు. మంగళవారం నానక్‌రాంగూడలో

2లో



## సరస్వతి పుష్కరాలు.. ఎప్పటి నుంచంటే..

సరస్వతి పుష్కరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పుష్కరాల సందర్భంగా రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. ఇక 17 అడుగుల సరస్వతి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. పుష్కరాలు జరిగే 12 రోజులపాటు కాశీ నుంచి వచ్చిన పండితులతో ప్రత్యేక హెూమాలు, హారతి నిర్వహిస్తామని తెలిపారు.

## ఈడీ ఛార్జ్‌షీట్లో సోనియా, రాహుల్ పేర్లు

ఈ కేసు విచారణ ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఇతరులు యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ూజీూ%)ను స్వాధీనం చేసుకున్నారరని.. తద్వారా దీని నుంచి రూ. 2,000 కోట్ల విలువైన ఆస్తులను అక్రమంగా పొందారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో సోనియా, రాహుల్, శ్యామ్ ప్రిటాడో, సుమన్ దూబే తదితరులపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. అంతేకాదు.. యంగ్ ఇండియన్ సంస్థ ద్వారా %ూజీూ% ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారని ఈ ఛార్జ్‌షీట్‌లో ఈడీ పేర్కొంది. ఈ విచారణలో ఈ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకునే విషయంలో కోర్టు తన అభిప్రాయం వ్యక్తం చేయనుంది.

## 3లక్షల ఉద్యోగాలే లక్ష్యం!

సిటిజెన్స్ ఫైనాన్షియల్ గ్రూప్ (%ఖూూ%), కాగ్నిజెంట్ టెక్నాలజీస్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన "సిటిజెన్స్ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్" ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిటిజెన్స్ ఫైనాన్షియల్ గ్రూప్, కాగ్నిజెంట్ టెక్నాలజీస్ హైదరాబాద్‌లో స్థాపించిన ఈ కేంద్రంలో ప్రస్తుతానికి 1,000 మందికి ఉద్యోగాలు లభించనున్నాయని%ొ% వచ్చే 2%-%3 సంవత్సరాల్లో ఈ సంఖ్య రెట్టింపు కానుందని మంత్రి తెలిపారు.గ్లోబల్ బిజినెస్ హబ్‌గా హైదరాబాద్%ొ

%హైదరాబాద్ గ్లోబల్ బిజినెస్ హబ్‌గా ఎదుగుతోందని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఈ మార్పుతో కమర్షియల్ స్పేస్ డిమాండ్ భారీగా పెరుగుతోందని ఆయన స్పష్టం చేశారు. దేశంలోని ఇతర మెట్రో నగరాల్లో డిమాండ్ తగ్గుతుంటే, హైదరాబాద్‌లో మాత్రం పెరుగుతోందని గుర్తు చేశారు. ఇతర నగరాలతో పోల్చుకుంటే హైదరాబాద్‌లో గత ఏడాది 56 శాతం వృద్ధిరేటు నమోదైందని చెప్పుకొచ్చారు. గత ఏడాది రిటైల్ రంగంలో 1.8 మిలియన్ చదరపు అడుగుల కమర్షియల్ స్పేస్‌ను వివిధ కంపెనీలు లీజుకు తీసుకున్నాయని మంత్రి వివరించారు.

హైదరాబాద్‌లో జీసీసీల విస్తరణ..

ప్రస్తుతం నగరంలో 355 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు (%+జజం%) ఉన్నాయని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇవి 3 లక్షల మందికి పైగా ఉద్యోగాలు కల్పిస్తున్నాయన ఆయన తెలిపారు. కేవలం గత ఏడాదిలోనే 70కి పైగా కొత్త జీసీసీలు హైదరాబాద్‌లో ప్రారంభమయ్యాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. హైదరాబాద్‌ను కేవలం జీసీసీ హబ్‌గా మాత్రమే కాకుండా, ఇన్నోవేషన్, %=డణ%, ప్రొడక్ట్ డెవలప్మెంట్ సేవలు అందించే వేదికగా అభివృద్ధి చేయాలన్నదే తమ ఉద్దేశమన్నారు. రాష్ట్ర జీడీపీలో తెలంగాణ వాటా 2030 నాటికి ట్రిలియన్ డాలర్లకు చేరాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు పెట్టుబడులపై దుష్ప్రచారాన్ని ఖండించిన మంత్రి%ొ

%తెలంగాణను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంటే.. రాష్ట్రానికి పెట్టుబడులు రాకుండా చేయాలనే ఉద్దేశంతో కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి శ్రీధర్‌బాబు మండిపడ్డారు. అయినా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వంపై నమ్మకంతో పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని%ొ% వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకుని జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 15:** బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నియోజకవర్గం అధ్యక్షుడు గౌడ్ చర్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. తిరుమలగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ను కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ శాలువాతో సత్కరించి వారు శుభాకాంక్షలు తెలియజేసి పార్టీ అనుబంధ సంఘమైన కార్మిక విభాగం అభివృద్ధికి చేస్తున్న వివిధ కార్యక్రమాలను చూసి అభినందించారు. అదేవిధంగా పార్టీలో నాయకునిగా ఎదుగుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# తెలంగాణలో పొలిటికల్ వార్..

కాంగ్రెస్ నాయకులు వరుసగా కౌంటర్స్ ఇస్తున్నారు. వ్యాపారవేత్తల దగ్గర డబ్బులు తెచ్చుకుని ప్రభుత్వాన్ని కూలుస్తామంటే చూస్తే ఊరుకునేది లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. కొత్త ప్రభాకర్‌రెడ్డికి జ్యోతిష్యం తెలుసేమో అంటూ విమర్శలు గుప్పించారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి అంటే కేసీఆర్ ఆత్మని.. కేసీఆర్ నోటి నుంచి వచ్చే మాటలే కొత్త ప్రభాకర్‌రెడ్డి నోట వచ్చాయని మంత్రి పొంగులేని శ్రీనివాస్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. గజ్వేల్ నియోజకవర్గానికి కొత్త ప్రభాకర్ రెడ్డి ఇన్‌చార్జ్‌గా ఉన్నారని.. అక్రమంగా దోచుకున్న ఆస్తిని ప్రభుత్వం తీసుకుంటుందని భావించే ఈ వ్యాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. మరోవైపు కొత్త ప్రభాకర్‌రెడ్డి వ్యాఖ్యలను ఖండిచిన కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, గుజరాత్ వ్యాపారులతో కలిసి ప్రజా ప్రభుత్వాన్ని కూల్చేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇదే అంశంపై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పందించారు. బీఆర్ఎస్ గత పాలనలో అవినీతిని దాచిపెట్టేందుకే ప్రభాకర్ రెడ్డి ఇలాంటి కుట్రపూరిత వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం స్థిరంగా ఉందని, బీఆర్ఎస్ ఇలాంటి వ్యాఖ్యలతో ప్రభుత్వాన్ని అస్థిరపరచలేదని పేర్కొన్నారు.

## రేవంత్ సర్కార్‌పై కేంద్ర మంత్రి షాకింగ్ కామెంట్స్

రంగాల సంస్థలను తాము బలోపేతం చేస్తున్నామని అన్నారు. బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ , బ్యాంకింగ్ రంగాలను లాభాల్లోకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం కూలిపోతే తమకు ఇప్పటికిప్పుడు ఏం వస్తోందని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని చెప్పారు. గుజరాత్ వ్యాపారులకు ఏం పనిలేదా... వారు ఎందుకు రేవంత్ ప్రభుత్వాన్ని కులుస్తారని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్ పెంచాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తే బీజేపీ ఏ నిర్ణయం తీసుకోదని అన్నారు. బీజేపీ స్వతంత్ర ఆలోచనా చేస్తుందని.. తాము ఎప్పుడు నిర్ణయం తీసుకోవాలో అప్పుడు తీసుకుంటామని స్పష్టం చేశారు. వక్ఫ్‌చట్టన్ని వ్యతిరేకిస్తున్నారంటే భూ బకాసురులకు వత్తాసు పలకడమేనని కిషన్‌రెడ్డి చెప్పారు.

# పేద ప్రజల అండ ఎర్రజెండా

## సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం-నేదునూరి జ్యోతి

**కాజీపేట ఏప్రిల్ 15 నమస్తే హైదరాబాద్**


భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు

దేశంలో పాలకవర్గాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేయవలసిన పరిస్థితి ఆసన్నమైనదని నేదునూరి జ్యోతి తెలిపారు మంగళవారం రోజున కాజీపేట మండలం రావి నారాయణరెడ్డి కాలనీలో గుగులోతు రమేష్ అధ్యక్షతన మహాసభ జరగగా సమావేశమునకు ముఖ్య అతిథిగా నేదునూరి జ్యోతి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని విడగొట్టే చర్యల్ని తీవ్రంగా ఖండించారు వ్యతిరేక చట్టాలు కార్మిక వ్యతిరేక చట్టాలు ముస్లిం మైనార్టీ వ్యతిరేక చట్టాలు తీసుకొస్తూ ముస్లింల పైన రైతుల పైన దళితులపైన దాడులు కొనసాగించడానికి ప్రజాస్వామిక వాదులు తిప్పి కొట్టాలన్నారు 16 లక్షల కోట్ల రూపాయల్ని పెట్టుబడిదారీ వర్గాలకి రుణాలు మాఫీ చేసి మేము పెట్టుబడిదారీ వర్గం తరఫున అని చెప్పిన మోడీ ప్రభుత్వాన్ని 99 శాతం గా ఉన్న కార్మిక వర్గం ఒక్క శాతంగా ఉండే అటువంటి పెట్టుబడిదారి వర్గాన్ని కూలదోసి శ్రామిక శ్రేయో రాజ్యం అయినటువంటి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి వర్గ పోరాటాలని తీవ్రతరం చేస్తామని తెలిపారు పేదలు ధనికుల మధ్య తీవ్ర అంతరాలు దీనికి దారితీస్తాయని పేర్కొన్నారు పేద ప్రజల అండ ఎర్రజెండా ప్రతి శ్రామిక జన వాసాలలో ఎగురుతూనే ఉంటుందన్నారు అనంతరం మద్దెల ఎల్లేష్ హనుమకొండ జిల్లా సిపిఐ సహాయ కార్యదర్శి



మాట్లాడుతూ ఆర్ఎన్ఆర్ నగర్లో పేదలు గుడిసెలు వేసుకొని 15 సంవత్సరాలుగా ఎండలో వానలో కష్టాలు ఎదుర్కొంటున్నారని ఈ గుడిసె వాసులకు వెంటనే పట్టాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మే నెల 26 27 తేదీలలో హనుమకొండ జిల్లా మహా సిపిఐ మహాసభలు అసంపర్తి మండల కేంద్రంలో జరుగుతాయ అధిక సంఖ్యలో పాల్గొ ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో నేదునూరి రాజ మౌళి బీసీ హక్కుల రాష్ట్ర సాధన సమితి ఉప ప్రధాన కార్యదర్శి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి కాజీపేట మండల సిపిఐ కార్యదర్శి మునిగాల బిక్షపతి సహాయ కార్యదర్శి మాలోతు శంకర్ ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా అధ్యక్షురాలు రాసమల్ల దీన దొమ్మటి ప్రవీణ్ రాంపూర్ శాఖ కార్యదర్శి మంద సుమన్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాస మల్ల కుమార్ ఏం కమల భీమనమ్మ పద్మ ఎల్లమ్మ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు సమావేశమునకు ముందుగా ఎర్రజెండాను ఎగురవేయడం జరిగినది మహాసభనూతన నాయకత్వాన్ని ఎన్ను కొనడం జరిగినది రావి నారాయణరెడ్డి కాలనీ కార్యదర్శిగా గుగులోత్ లోతు రమేష్ సహాయ కార్యదర్శిగా చిల్లువేరు రాజేశ్వరి కార్యవర్గ సభ్యులుగా కృష్ణ మనమ్మ భూక్య మమత ఉర్సు వనిత చప్పిడి రజిత వల్లపు రేణుక ఎన్నుకోవడం జరిగినది

## తుంగతుర్తి ఎస్సీ బాలికల హాస్టల్ లో ఏసీబీ సోదాలు






**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 15:** తుంగతుర్తి ఎస్సీ బాలికల హాస్టల్లో ఏసీబీ డిఎస్పి జగదీశ్ చందర్ ఆధ్వర్యంలో మంగళవారం సోదాలు నిర్వహించారు. పిల్లలకు అందుతున్న కాస్మొటిక్ చార్జెస్, పౌష్టికాహారం, ఆడిట్ వివరాలపై అధికారులు తనిఖీలు చేపట్టారు. ఏసీబీతో పాటు లీగల్ మెట్రాలాజీ, శానిటేషన్, ఫుడ్ ఇన్స్పెక్టర్, పే అండ్ అకౌంట్స్ శాఖల అధికారులు సోదాలు నిర్వహించారు. హాస్టల్‌లో పిల్లలు పడుతున్న ఇబ్బందులు, వసతులపై అధికారులు ఆరా తీశారు. పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో మంగళవారం ఉదయం బ్రేక్ ఫాస్ట్‌కు ముందే హాస్టల్‌లో సోదాలు చేపట్టారు.విద్యార్థులతోనూ ముఖాముఖి మాట్లాడి సౌకర్యాలపై ఆరా తీసి వివరాలు నమోదు చేసుకున్నారు తప్పుడు బిల్లులతో కొందరు అధికారులు విద్యార్థులకు అందించాల్సిన ఆహారం, ఇతర వస్తువులు పక్కదారి పట్టిస్తూ సర్కార్ ఖజానాకు గండి కొడుతున్నట్లు ఫిర్యాదులు అందాయి. అలాగే హాస్టళ్లలో విద్యార్థులకు అందించే ఆహారంలోనూ నాణ్యత ఉండట్లేదని.. ఈ మధ్య కాలంలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన నేపథ్యంలో ఏసీబీ రైడ్స్ జరుగుతున్నట్లు తెలిసింది. ఈ నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ తెలిపారు

# జిల్లాలో అమల్లోకి నూతన భూభారతి చట్టం

## నూతన చట్టంపై ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించాలి




**హనుమకొండ ఏప్రిల్ 15 నమస్తే హైదరాబాద్**

హనుమకొండ : ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన భూభారతి చట్టం జిల్లాలో అమల్లోకి వచ్చిందని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ధరణి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతి చట్టానికి సంబంధించిన మార్గదర్శకాల పై జిల్లాలోని తహాషీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, రెవెన్యూ విభాగం సూపరింటెండెంట్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన చట్టం లో కల్పించిన హక్కులు, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డులు, తదితరాంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ నారాయణ,రాథోడ్ రమేష్ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భూభారతి చట్టం గెజిటె ప్రతులు, జీవో నెంబర్ పత్రాలు ప్రతి తహసిల్దార్, డిప్యూటీ తహాషీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల వద్ద తప్పనిసరిగా ఉండాలన్నారు. ఈనెల 17వ తేదీ నుండి ప్రతి మండలంలో అమలులోకి వచ్చిన భూభారతి చట్టానికి సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ప్రతి మండలంలో ఒకే రోజు రెండు మండలాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. గ్రామాలలో నిర్వహించే సదస్సులకు స్థానిక ఎమ్మెల్యే తో పాటు భూమి హక్కులకు సంబంధించి అవగాహన ఉన్న వ్యక్తులను, మీసేవ కేంద్రాల ఆపరేటర్లను సదస్సులకు ఆహ్వానించాలన్నారు. ప్రజలు రైతులకు అనువైన ప్రదేశంలో సదస్సును నిర్వహించాల న్నారు . తహసిల్దార్ కార్యాలయాల్లో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలన్నారు. చట్టంలోని అంశాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా సదస్సు నిర్వహించాలన్నారు. ప్రజలు భూ సమస్యలపై వెల్లడించిన అభిప్రాయాలను నమోదు చేయాలన్నారు. ధరణి స్థానంలో వచ్చిన భూభారతి చట్టం మార్గదర్శకాలు తహసిల్దార్ల లాగిన్లకు వచ్చాయని అన్నారు. నూతన చట్టం మార్గదర్శకాల ప్రకారం చేయాలన్నారు. ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజలు దరఖాస్తులు అందించినట్లయితే వాటిని స్వీకరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, తహశీల్దార్లు, నాయబ్ తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాల్లో కొనసాగుతున్న ఉత్సవాలు

## పోషణ పక్షం ఆరోగ్య లక్ష్యం

**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సిత్య తండా గ్రామంలోని మంగళవారం అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షంపై అంగన్వాడి టీచర్ మంగమ్మ మాట్లాడుతూ. పోషణ పక్షం ఆరోగ్యం లక్ష్యం చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అధిగమించడం. గర్భిణీలు బాలింతలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ద్వారా సమాజ శ్రేయస్సుకు దోహదపడలానే ఉద్దేశంతో ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల్లో ఈనెల 8వ తేదీ నుంచి పోషణ పక్షోత్యవాన్ని నిర్వహిస్తుంది. ఈనెల 22వ తారీకు వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు. గర్భిణీలు బాలింతలు చిన్నారుల్లో పౌష్టికాహర లోపం అధిగమించి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దడమే అంగన్వాడి కేంద్రంలో లక్ష్యం. ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని తాజా కూరగాయలు పండ్లు ఆకుకూరలు తీసుకోవాలని గర్భిణీ స్త్రీలు ప్రతినెల క్రమం తప్పకుండా బరువు చూయించుకోవాలని ఆరోగ్య పరీక్షలు



చేయించుకోవాలని ఐరన్ కాల్షియం మాత్రాలు అవసరం మేరకు తీసుకుంటే ఆరోగ్యవంతమైన బిడ్డలకు జన్మనిస్తారని అంగన్వాడి టీచర్ మంగమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో,తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం



### దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు
### తీగల గిరిధర్ రెడ్డి తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్
### గుడిపాటి సైదులు డిసిసిబి డైరెక్టర్ సింగల్ విండో చైర్మన్

**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 15:** తుంగతుర్తి మండల పరిధిలోని సంగెం గ్రామంలో పిఏసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి డిసిసిబి డైరెక్టర్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు మరియు తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న లతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాసంగిలో పండించిన ప్రతి వరి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రతి రైతు ఆలోచించి దళారుల నమ్మి ప్రజలు మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద మాత్రమే దాన్యం అమ్మకాలు జరపాలని ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న వడ్లకు మద్దతు ధర పొందాలని రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ బండార సావిత్రమ్మ, సొసైటీ డైరెక్టర్ మోడేం శ్రీలత, బిక్షం రెడ్డి, తుంగతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మారగాని వెంకటయ్య, కాంగ్రెస్ నాయకులు గౌతమ్ రెడ్డి, కలకోట్ల మల్లేష్, వెంకట్ రెడ్డి, మల్లారెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ అనిత లింగయ్య, రవి, మల్లయ్య, సింహాద్రి, సొసైటీ అధికారి యాదగిరి మరియు గ్రామస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# మంచినీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి సారించాలి

కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 15 మంచినీటి సరఫరాపై ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో ఆమె సమీక్షా సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంలోని పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, సమస్యలు మంచినీటి సరఫరా వీధి దీపాల నిర్వహణ, బయో గ్యాస్ ప్లాంట్ తదితర అంశాలపై అధికారులతో చర్చించారు.

# పోషణ పక్షం.. ఆరోగ్య లక్ష్యం





**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం ధర్మపురం తండా అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా మంగళవారం రోజున అంగన్వాడి టీచర్ రామతార సందర్భంగా మాట్లాడుతూ. గర్భిణీలు బాలింతలు ఐదు సంవత్సరాల లోపు పిల్లలు తల్లులకు పోషకాహారం గురించి ఐరన్ కాల్షియం మిల్లెట్స్ అనుబంధ ఆహారం మొదలగు పోషణ ఆహారం వాటి విలువలు గురించి తలులకు సలహాలు సూచనలు ఇచ్చారు. మహిళ గర్భం దల్చిన తర్వాత కాన్పు అనంతరం తల్లి శిశువు ఆరోగ్య సంరక్షణ ఎలా ఉండాలని దానిపై గర్భిణీ బాలింతలకు అవగాహన కల్పిస్తున్నారు. ముఖ్యంగా తల్లులు బరువు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తున్నారు. గర్భిణీలు బాలింతల తల్లుల చేత పోషకాహార ప్రతిజ్ఞ చేయించారు. రెండేళ్ల వయసు వచ్చేదాకా శిశువుల బాగోగులను ఎలా చూసుకోవాలనే తల్లిదండ్రులకు వివరిస్తున్నారు. దీంతోపాటు పోషకాహారం వ్యాధి నిరోధక టీకాల పై అవగాహన కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం శ్రీదేవి, ఆశ వర్కర్ రేణుక. తదితరులు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని కూలుస్తామన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

### కేసు నమోదు చేయాలని కోరుతూ కూకట్పల్లి ఏసిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్) :**తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కూకట్ పల్లి ఏసిపికి ఫిర్యాదు చేశారు. వారిలో ఏ బ్లాక్ అధ్యక్షుడు ఈ నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, ప్రజల చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రకు పాల్పడినందుకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలి. తెలంగాణలో ప్రజలచే రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసేలా కుట్రపూరితమైన ప్రకటనలు చేసిన దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అభ్యర్థించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం జరిగిన నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద పలువురు వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ డీలర్లు తనను సంప్రదించి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారు అని చెప్పారు. ఈ చర్య ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి, తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశం ఉన్నదని పేర్కొన్నారు.తాము భావిస్తున్న దాని ప్రకారం ఈ ప్రకటనలు ఒక సీనియర్ ప్రజా ప్రతినిధి చేయడం ప్రజాస్వామ్యానికి శత్రుత్వంగా భావించాలి. ఇలాంటి ప్రకటనలు అవినీతిపరమైన నల్లధనం మాఫియా మనీ లాండరింగ్ మాఫియా వలయాల ప్రమేయాన్ని సూచిస్తున్నాయని, ఇది రాష్ట్రంలో చట్టబద్ధమైన పరిపాలనకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో పాటు ఆయన్ను కలిసిన పేరులేని వ్యాపారులు, రియల్టర్లు మీద కూడా కేసులు నమోదు చేయాలని, నల్లధనంమాఫియా, మనీ లాండరింగ్ ద్వారా ప్రోత్సహించబడుతున్న ఈ కుట్రపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రాజ్యాంగాన్ని అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై త్వరలోనే స్పీకర్, గవర్నర్ లకు ఫిర్యాదు చేస్తామని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. పాల్గొన్నవారు మేకల మైకల్, కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సాయి రెడ్డి, దేవ సహాయం, అక్బరుద్దీన్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## అనాధ వృద్ధాశ్రమంలో ఘనంగా ఏల యాదగిరి పుట్టినరోజు వేడుకలు




**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన గ్రామీణ వైద్యులు ఎలా యాదగిరి 77వ పుట్టినరోజు సందర్భంగా సోమవారం అనాధ వృధా శరణాలయంలో నిత్యవసర సరుకులతో పాటు పండ్లు పంపిణీ చేసి అనాధ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకున్నారు . ఈ సందర్భంగా ఏలా యాదగిరి మాట్లాడుతూ. ప్రతి సంవత్సరం అనాధ వృద్ధాశ్రంలోని పుట్టినరోజు వేడుకలు నిర్వహించి నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నానని తెలిపారు. అలాగే వృద్ధులకు బిపి షుగర్ సంబంధించిన వ్యాధులకు మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోని. ఎలా సుందర్ కుటుంబ సభ్యులు తదితరులు, పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలులో మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం

### ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ గెజిట్ విడుదల చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు

### చింతకుంట్ల వెంకన్న తుంగతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్



**నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 15:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎస్సీ వర్క్ గ్రామంలో చేస్తామని చెప్పి మాట తప్పక మడమ తిప్పనటువంటి ప్రభుత్వం సోమవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తూ గెజిట్ విడుదల చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. 59 ఉపకులాలుగా ఉన్న ఎస్సీ కులాన్ని మూడు గ్రూపులుగా విభజించి అమలు చేసిన కమిటీకి ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు దామోదర రాజనర్సింహ శ్రీధర్ బాబు ఉత్తంకుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ సీతక్క లకు యావత్ తెలంగాణ 59 ఉపకులాల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కేటాయించినట్లు రాష్ట్ర న్యాయ వ్యవహారాల కార్యదర్శి తిరుపతి జీవో నెంబర్ 33 జారీ చేశారు ఈ జీవ ప్రకారం గవర్నర్ ఆమోదించి చట్టబద్ధత కల్పిస్తూ రూపొందించిన చట్టాన్ని ప్రభుత్వం గెజిట్ రూపంలో ప్రచురించిందని అన్నారు. ఈ ఎస్సీ వర్గీకరణ చట్టం ఈనెల 14వ తారీకు నుండి అమల్లోకి వస్తుందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఇన్ శ్రీధర్ జీవో 9 జారీ చేసి అదేవిధంగా జీవో నెంబర్ 10 కూడా విడుదల చేశారు. ఈ వర్గీకరణ కమిటీలో భాగమైన తుంగతుర్తి అభివృద్ధి ప్రదాత స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందు ఉంచే ప్రయత్నం చేస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల తరపున వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాసరి శ్రీను ,సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు ,జై భీమ్ జై బాబు జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ కాస్ట్రో, మండల నాయకులు కలకోట్ల మల్లేష్, మంగళపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరకైనా వెళ్తా..

తెలంగాణ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరకైనా వెళ్తా.. ఎన్ని పర్యటనలైనా చేస్తానంటున్న సీఎం రేవంత్.. ఇప్పుడు మరో టూర్ ఫిక్స్ చేసుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన కోసం ఏప్రిల్ 15 రాత్రి బెంగుళూరు ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరనున్నారు. ఈ పర్యటనలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారుల బృందం ఆయనతో కలిసి వెళ్తున్నారు .తెలంగాణకు పెట్టుబడులే లక్ష్యంగా.. 8 రోజుల పాటు జపాన్‌లో పర్యటిస్తారు. ఈ పర్యటన ఏప్రిల్ 16 నుంచి 22 వరకు జరుగనుంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి బృందం టోక్యో, మౌంట్ ఫుజి, ఓసాకా, హిరోషిమా నగరాల్లో పర్యటించనున్నారు. వివిధ కంపెనీల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి సమావేశమవుతారు. పారిశ్రామిక పెట్టుబడులు, సాంకేతిక సహకారం తదితర అంశాలపై చర్చలు జరగనున్నాయి. జపాన్‌లో కొత్త సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఏఐ ఆధారిత అభివృద్ధిపై అధ్యయనం చేయనున్నారు. రాష్ట్ర అభివద్ధిలో భాగస్వామ్యం కావాలని జపాన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరనున్నారు.


ఏప్రిల్ 16న సీఎం బృందం నారిటా ఎయిర్‌పోర్ట్ ద్వారా జపాన్ చేరుకోనుంది. అదే రోజు జపాన్‌లోని భారత రాయబారి తో ఆతిథ్య భేటీ జరుగనుంది. ఏప్రిల్ 17న టోక్యోలోని సోనీ గ్రూప్, జైకా, %జీజు=రా%, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్ వంటి ప్రముఖ సంస్థలతో సమావేశాలు నిర్వహిస్తారు. సాయంత్రం తోషిబా ఫ్యాక్టరీ సందర్శిస్తారు. ఏప్రిల్ 18న, గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పించిన అనంతరం టోక్యో గవర్నర్ తో ముఖ్యమంత్రి మర్యాదపూర్వక భేటీ అవుతారు. తర్వాత ఇండియన్ ఎంబసీ ఆధ్వర్యంలో ఇండస్ట్రీ ప్రతినిధుల సమావేశం, అలాగే టయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీ వంటి దిగ్గజ సంస్థల సీఈవోలతో భేటీలు జరగనున్నాయి. అనంతరం సుమిదా రివర్ ఫ్రంట్ సందర్శన జరుగుతుంది.

ఏప్రిల్ 19న, టోక్యో నుంచి ఓసాకాకి వెళ్లే మార్గంలో మౌంట్ ఫుజి ప్రాంతాన్ని మరియు అరకురయామా పార్క్‌ను సీఎం బృందం సందర్శించనుంది. ఏప్రిల్ 20న ముఖ్యమంత్రి బృందం కిటాక్యూషు సిటీకి వెళ్లి మేయర్ తో సమావేశమవుతుంది. ఎకో టౌన్ ప్రాజెక్ట్, మురసాకి రివర్ మ్యూజియం, ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్ సందర్శన కూడా షెడ్యూల్‌లో ఉన్నాయి. ఏప్రిల్ 21న ఓసాకాలో జరుగుతున్న వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ ప్యావిలియన్ ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారు. అనంతరం బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశం, ఒసాకా రివర్ ఫ్రంట్ సందర్శన జరుగుతుంది.

ఏప్రిల్ 22న, ముఖ్యమంత్రి బృందం హిరోషిమా వెళ్లి పీస్ మెమోరియల్ ను సందర్శించి, గాంధీ విగ్రహానికి పుష్పాంజలి అర్పిస్తారు. తర్వాత హిరోషిమా వైస్ గవర్నర్, అసెంబ్లీ చైర్మన్, అలాగే జపాన్%-%ఇండియా బిజినెస్ చాప్టర్ తో సమావేశాలు నిర్వహిస్తారు. హిరోషిమా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీని కూడా సందర్శించనున్నారు. ఈ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి బృందం అదే రాత్రి ఓసాకాలోని కాన్సాయ్ ఎయిర్‌పోర్ట్ నుంచి బయలుదేరి, ఏప్రిల్ 23న ఉదయం హైదరాబాద్‌కు చేరుకుంటారు.



## తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి ఎల్సోజు చామంతి నరేష్ ను ఘనంగా సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం



**సూర్యాపేట జిల్లా, తిరుమలగిరి (నమస్తే హైదరాబాద్ ప్రతినిధి)** తిరుమలగిరి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు ఆధ్వర్యంలో తిరుమలగిరి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి ఎల్సోజు చామంతి నరేష్ కు మంగళవారం నాడు మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఘనంగా శాలువలతో, పూలమాలలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమం ఉద్దేశించి మార్కెట్ కమిటీ చైర్పర్సన్ శ్రీమతి. ఎల్సోజు చామంతి నరేష్ మాట్లాడుతూ మార్కెట్ కమిటీ చైర్మన్ గా మార్కెట్ కు వచ్చే రైతులకు వారి యొక్క సమస్యలను తెలుసుకుని ఆ సమస్యలు పరిష్కరించే దిశగా వెళ్తూ మార్కెట్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని మార్కెట్కు వచ్చే రైతుల కోసం ఐదు రూపాయలకే భోజనం ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకొని వెళ్తమని, రైతులకు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. సన్మానం చేసినందుకు బీసీ సంక్షేమ సంఘానికి వారు ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రామ్ ప్రభు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ జెండాను మోస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకరావడంలో ముఖ్యమైన పాత్ర పోషించిన ఎల్సోజు నరేష్ ని కాంగ్రెస్ పార్టీ గుర్తించి మార్కెట్ కమిటీ చైర్మన్గా అవకాశం కల్పించినందుకు బీసీ సంక్షేమ సంఘం కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా బీసీ మహిళకు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా అవకాశం ఇచ్చినందుకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ గారికి ధన్యవాదాలు తెలుపుతూ, ఈ పదవి మనకు బాధ్యతగా గుర్తు చేసుకుంటూ మార్కెట్ కు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్కెట్లో అన్ని రకాల మాలిక సదుపాయాలు తో పాటు ఓడ్లుతడవకుండా జాగ్రత్తలు తీసుకొని, రైతులకు ఇబ్బంది లేకుండా, రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందే విధంగా చూడాలని, ఏదైనా సమస్యలు ఉంటే ఆ సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా కృషి చేసి ప్రజల అభిమానం చూరగోనాలని అన్నారు. అదేవిధంగా మార్కెట్ యార్డ్ లో రైతులకు మధ్యాహ్న భోజనం అయిదు రూపాయలకు అందేవిధంగా ఏర్పాట్లు చేయాలని, దీని గురించి స్థానిక ఎమ్మెల్యేతో చర్చించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకీ రావడం కోసం విశేషంగా కృషి చేసిన బీసీలకు స్థానిక సంస్థల్లో, జిల్లాస్థాయిలో, రాష్ట్రస్థాయిలో నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని కోరారు. బీసీ సంక్షేమ సంఘం దశాబ్దాల ఉద్యమ ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి కులగణన చేయడం చరిత్రలో నిలిచిపోయే ఘట్టమని కులగణన ద్వారా అన్ని కులాలకు అన్ని రంగాల్లో అవకాశాలు అందడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం కులగనణ సర్వే ప్రకారం స్థానిక సంస్థలో42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా, ఉద్యోగ, రాజకీయ బిల్లులను కేంద్రం ఆమోదించి చట్టం చేయాలని, 33% మహిళ రిజర్వేషన్లో బీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించి మహిళలు చట్టసభల్లో అడుగుపెట్టే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. అదే విధంగా ఏప్రిల్ 14న రాష్ట్ర ప్రభుత్వం బీసీ ఉద్యమాల పోరాటాలు గుర్తించి రాజధానిలోని నెక్లెస్ రోడ్ లో మహత్మ జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమన్నీ ఉద్దేశించి బీసీ సంక్షేమ సంఘం నాయకులు మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, దీన దయల్, మొల్కపురి శ్రీకాంత్ గౌడ్, డాక్టర్ జలగం రామచంద్రన్ గౌడ్, డాక్టర్ గిరి గౌడ్, డాక్టర్ సుందర్, పసునూరి శ్రీనివాసులు, వంగరి బ్రహ్మం, అనంతుల శ్రీనివాస్ గౌడ్, అంబటి మహేష్ గౌడ్, కాసాని శ్యామ్ యాదవ్, ముద్దంగుల యాదగిరి, సుంకరి కిరణ్, గూడూరు వెంకన్న, పులిమామిడి బిక్షం, శీలం ఉపేందర్ గౌడ్, వేల్పుల వెంకన్న, కోండ సోమయ్య, గూడూరు శ్రీనివాస్, విజయ్, మున్నా, చంటి తరుణ్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి

### తహసీల్దార్ కు ప్రజాసంఘాల వినతి



**నమస్తే హైదరాబాద్ :** :ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాల నాయకులు కోరారు.పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో 489 సర్వే నెంబరులో ఉన్న ప్రభుత్వ భూమిని ఆక్రమించిన ఇదే గ్రామానికి చెందిన మేరుగు రాంబాబు పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య ఆర్.ఎస్.పి వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్,తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కో కన్వీనర్ జంగిలి భాస్కర్ మంగళవారం పర్వతగిరి తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నారం షరీఫ్ గ్రామంలో దర్గా బావికి,జనరేటర్ కు వెళ్లే బాటను ఆక్రమించి గోడ కట్టిన మేరుగు రాంబాబు పై పూర్తిస్థాయిలో విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా అన్నారం గ్రామం ప్రముఖ పుణ్య క్షేత్ర స్థలం అయినందున నిత్యం వేలాదిమంది భక్తులు దర్గాకు వచ్చి వెళుతుంటారని అన్నారు.గ్రామంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై స్థానిక అధికారులకు గతంలో ఎన్నోసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లనే అన్నారం గ్రామంలో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయంపై వరంగల్ జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని పూర్తిస్థాయిలో సమగ్ర విచారణ జరిపించినట్లయితే వాస్తవాలు బయటికి వస్తాయని విజ్ఞప్తి చేశారు.

## రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి -పానుగంటి నరసింహారెడ్డి



**నాగారం, నమస్తే హైదరాబాద్: (ఏప్రిల్ 15)**నాగారం మండలం పణిగిరి గ్రామంలో ఏ ఐ సీసి పిలుపు మేరకు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆదేశాల మేరకు జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తొడుసు లింగయ్య ఆధ్వర్యంలో మండల కోఆర్డినేటర్ పానుగంటి నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పనిగిరి గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామ్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పానుగంటి నరసింహారెడ్డి మాట్లాడుతూ

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పణిగిరి గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ ర్యాలీని ప్రారంభించి భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా కేంద్రంలోని బీజేపీ నేతలు విచ్ఛిన్నం చేయడానికి కుట్ర పన్నుతోంది అని ప్రజలందరూ మేల్కొని వాళ్ల కుట్రలను ఎదురుకోవాలని అన్నారు,ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు ,జిల్లా నాయకులు జజుల విరయ్య,ఎర్ర యాదగిరి, ఐ ఎన్ టి యు సి

జిల్లా అధ్యక్షులు అలకుంట్ల బాలక్రిష్ణ,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ప్రతాప్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ యానాల ఇంద్రసేనారెడ్డి బీసీ సెల్ అధ్యక్షులు కొండ మల్లేష్, ,మండల ప్రధాన కార్యదర్శి, నాతి వెంకన్న,ఆకుల శ్రీను, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కన్నెబోయిన వెంకట భిక్షం, పసుపులేటి వెంకటరెడ్డి, యలమకంటి సోమయ్య,భయ్యం వెంకన్న, మంగదుడ్ల దశరథ, కదరి సోమయ్య, టి పి సి పి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, యూత్ ఉపాధ్యక్షులు షేక్ హుస్సేన్, యూత్ కాంగ్రెస్ మండలం ప్రధాన జక్కలి నరేష్,ఆకారపు క్రిష్ణ , షేక్ జానీ, గ్రామ ఉపాధ్యక్షులు రావుల లింగయ్య పణిగిరి ఎండోమెంట్ చైర్మన్ గట్టు లక్ష్మి కాంత్ మార్కెట్ డైరెక్టర్ జంపాల రవి మాజీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బత్తుల కరుణాకర్ పి ఎ సి ఎస్

డైరెక్టర్ రావుల సత్తయ్య ,అంబటి శ్రీను, ముదిరెడ్డి శేఖర్ రెడ్డి మహిళా అధ్యక్షురాలు రెడ్డిమల్ల విజయ, యాట భాస్కర్, గోడిశాల అనిల్, యూత్ అధ్యక్షులు కన్నెబోయిన మహేష్ యూత్ ఉపాధ్యక్షులు సుక్క మల్లేష్ యూత్ నాయకులు దారం రమేష్ నాతి రమేష్ గౌడ్ గ్రామ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మామిడి బాబీష్ మందుల వెంకన్న, భాల్యే సాయికుమార్, దారం అనీలు దారం నవీన్ మహేష్ బత్తుల రవి నాతి అనిల్ గౌడ్ పెరమళ్ళ నరేష్, సురేష్, వినోద్, మహేష్, సురేష్, షేక్ జానీ,గద్దల సైదులు,వడ్లకొండ వేణు,మధు,ఉయ్యాల సుదర్శన్, చిప్పలపల్లి అంజయ్య, చిప్పలపల్లి ఉపేందర్,పాల్వాయి పరశురాములు,మందుల వెంకన్న, సుంకరి సందీప్ వివిధ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 21న తెలంగాణ ఇంటర్ ఫలితాలు




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ముగించబడ్డాయి.ఇప్పుడు విద్యార్థులు ఫలితాలను కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.ఈ సమయంలో,విద్యార్థుల మనసులో టెన్షన్ పెరిగిపోతున్నది,అలాగే వారు ప్రశాంతంగా విరామం తీసుకోవాలని కోరుకుంటున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రస్తుతం,పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది.ఈ సంవత్సరం మూల్యాంకనంలో కొత్త విధానాన్ని అమలు చేస్తోంది.పరీక్ష ఫలితాలు విడుదలయ్యాక, ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రశ్నాపత్రాలను మరోసారి వేరిఫై చేయడం జరుగుతుంది.అలాగే,అధికారులు ఎలాంటి తప్పులు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.మొత్తం వాల్యుయేషన్, మార్కుల డిజిటలైజేషన్ వారం రోజుల్లో పూర్తి చేయాలని తెలుస్తోంది.తెలంగాణ ఇంటర్ బోర్డు ఏప్రిల్ 21న ఇంటర్ ఫలితాలను విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తుంది. ప్రతిసారి ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన తరువాత,రీ వాల్యుయేషన్‌కు అవకాశం ఉంటుంది. దీని కోసం ప్రతి సబ్జెక్టుకు 600 రూపాయలు వసూలు చేయబడతాయి.విద్యార్థులు తమ ఫలితాలను https://tgbie.cgg.gov.in లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. వాట్సప్ ద్వారా కూడా ఫలితాలను పొందడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

# ఓ... బిసి నీవెక్కడ?



నమస్తే హైదరాబాద్: భారతదేశం మతాల ,కులాల సమాహారం వేల సంవత్సరాలుగా నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో నలిగిపోయిన శూద్రులు ,దళితులు ,ఆదివాసీలకు సమాన అవకాశాలు కల్పించి వారు మిగతా వర్గాలతో సమానంగా ఎదగటానికి భారత రాజ్యాంగం సామాజిక న్యాయ సూత్ర ప్రాతిపాదికన రిజర్వేషన్లు అనే సౌకర్యం కల్పించింది .దళితులు ఆదివాసీలకు వారి జనాభా దామాషా ప్రతిపాదికన విద్యా ,ఉద్యోగాలు ,చట్టసభలలో రిజర్వేషన్లు 1950 నుంచే అమలు కాబడు తున్నవి.అలాగే బీసీలకు తెలంగాణ రాష్ట్రంలో 1973 నుంచి 25% విద్యా ,ఉద్యోగాలలో అమలు కాబడుతున్నవి . 2007లో నాలుగు శాతం సామాజికంగా విద్యాపరంగా వెనుకబడిన ముస్లిం లకు అదనముగా ఇవ్వడం జరిగింది. అలాగే కేంద్రంలో ఉద్యోగాలలో 1993 నుంచి విద్యలో 2008 నుంచి 27% రిజర్వేషన్లు అమలు కాబడుతున్నవి బీసీలకు నేటికి చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడంతో అక్కడ వారి ప్రాతినిధ్యం నామమాత్రమే.స్థానిక సంస్థలలో మొక్కుబడిగా 61 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం 22% రిజర్వేషన్లు అమలు కాబడుతున్నవి . అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక కార్పొరేషన్లకు ,సంస్థలకు తమకున్న అధికారాలతో అధ్యక్షులు ,సభ్యులను నియమించే అవకాశములు ఉన్నవి. వీటిలో రిజర్వేషన్లు లేవు. సహకార రంగము లో కూడా రిజర్వేషన్స్ లేవు.స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడిచిపోయినవి .రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయిన అన్ని రంగాలలో అణగ బడిన వర్గాలకు సమాన అవకాశాలు అనేవి కేవలం మిథ్య .ఇంకా అగ్ర ,ఆధిపత్య కుల మనువాద పాలన కొనసాగుతూనే ఉంది .సామాజిక న్యాయం కేవలం మాటలకే ,ఓట్లు రాబట్టుకోవడానికి తప్ప చేతలలో శూన్యం.తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ,దళితులు ,ఆదివాసీల జనాభా 90 శాతం ఉంటుంది .అందులో బీసీల జనాభా 61% .ఈమధ్య రాష్ట్ర ప్రభుత్వం జరిపిన కుల సర్వే ప్రకారం 56.36% .ఇంత పెద్ద మొత్తంలో వీరి జనాభా ఉన్న వీరి ప్రాతినిధ్యం ఎ రంగము లొ చూసిన కేవలం నామ మాత్రమే. వెనకబడిన మెజారిటీ ప్రజలకు పాలనలో భాగస్వామ్యం లేక ప్రజాస్వామ్యం అపహాస్యంగా మారింది .మెజారిటీ బీసీ ప్రజలు తమకు జరుగుతున్న అన్యాయాలను తెలుసుకొన లేని ,ప్రశ్నించలేని పరిస్థితులలో ఉన్నారు. అగ్రకులాల జెండా ,ఎజెండా మోయటంలో తలామునకలై ఉండి కట్టప్పలుగా మిగిలిపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీల ప్రాతినిధ్యం ఏమిటి అనేది ఈ క్రింది నాలుగు పట్టికలలో గమనించండి

పట్టిక ఒకటి

ఇందులో 21 సంస్థలలో బిసి ,ఎస్సి ,ఎస్టి ల ప్రాతినిధ్యం చూపడం జరిగింది ఏ రంగంలో కూడా బీసీలకు సరైన ప్రాతినిధ్యం లేదు. ప్రతిష్టాత్మక ముఖ్యమంత్రి కార్యాలయంలో ఒక్క బీసీ లేరు. రాహుల్ గాంధీ గారు కేంద్ర సెక్రటేరియట్ లొ 90 మంది అఖిల భారత సర్వీస్ ల లొ కేవలం ముగ్గురు మాత్రమే అని విమర్శిస్తూ ఉంటారు.కాని తమ పాలన లోనీ తెలంగాణ ను గమనించే పరిస్థితుల లొ లేరు.మంత్రివర్గంలో కానీ, లోక్ సభ, రాజ్యసభ, ఎమ్మెల్సీలలో కానీ, ప్రభుత్వ సలహాదారులలో గాని న్యాయ అధికారులలో గానీ విశ్వవిద్యాలయాల ఉప కులాపతులు మొదలైన వాటిలో వీరి ప్రాతినిధ్యం నామమాత్రమే .డిసిసి బ్యాంకు 9 మంది చైర్మన్లలో ఎనిమిది మంది ఓసీలే, ఐదుగురు రెడ్డిలు ,ఇద్దరు వెలమలు, ఒకరు కమ్మ. ఇక మిగిలిన ఒకటి బిసి .అది ఒక రెడ్డి వర్గానికీ చెందిన హైదరాబాద్ చైర్మన్ 2023 లొ రాజీనామా చేయగా ఏర్పడిన ఖాళీలో వీరికి రావటం జరిగింది.

పట్టిక 2

గత సంవత్సర నాలుగు నెలల కాలంలో సుమారు లభించిన సమాచారం మేరకు 56 సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ చైర్మన్ లను నియమించగా అందులో 23మంది రెడ్లు, కమ్మలు 2, బ్రాహ్మణ 3, ఎస్సీలు 6, ఎస్టీలు 3, ముస్లింలు 5, క్రిస్టియన్లు 1 ఇకపోతే బీసీలు 11. కులం వివరాలు తెలియని వారు ఇద్దరు.బిసి ల కు ఇచ్చిన 11 సంస్థలలో రెండు మూడు సంస్థలు తప్ప మిగతా సంస్థలన్నీ బీసీల కుల వృత్తులకు సంబంధించిన కార్పొరేషన్లు. అలాగే ఎస్సీ మరియు ఎస్టీ,మైనారిటీ లకు కూడా.రాష్ట్రంలో 10% లేని అగ్రవర్ణ కులాలకు అత్యధిక 50% నికి పైగా కార్పొరేషన్లు కేటాయించి మిగతా వర్గాలకు తీవ్ర అన్యాయం చేసింది.అగ్ర కులాల వారికి ప్రాధాన్యత పదవులు ఇచ్చి బిసి,ఎస్సీ,ఎస్టీ,ముస్లిమ్స్ కు వారి కుల సంఘాలకు పరిమితం చేశారు .ఇది కాంగ్రెస్ మార్కు సామాజిక న్యాయం.ఇవియే గాక అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు.కమిషన్ ల లో మెంబర్స్ వీరందరి పేర్లతో ఒక పుస్తకం ప్రచురించవచ్చు.

ఇకపోతే రిజర్వేషన్ లేకుంటే బీసీ ఎస్సీ ఎస్టీలకు ప్రాతినిధ్యం సున్న అనేదానికి డిసిసి బ్యాంకు ల అధ్యక్ష పదవులే ఒక మంచి ఉదాహరణ.

అలాగే పట్టిక మూడులో చూస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ రెవెన్యేతర శాఖల నుంచి ఐఏఎస్ లకు ఎనిమిది మందికి ప్రమోషన్లు ఇవ్వగా అందులో రెడ్లు 4, వెలమ 1, క్రిస్టియన్ 1, ఎస్సి 1, బీసీ 1 మాత్రమే. ఐఏఎస్ లో అసలే నామా మాత్రము గా బీసీలు ఉంటే వారిని కాదని పుష్కలము గా ఉన్న అగ్ర కులాలతొ నింపు తున్నారు.

అలాగే పట్టిక నాలుగులో పదవి విరమణ తర్వాత నియమించిన ఉద్యోగాలలో అందరూ ఒక సామాజిక వర్గానికి సంబంధించిన వారే ఇది ఇక్కడ అమలవుతున్న సామాజిక న్యాయం .కొన్ని ఉద్యోగాలలో రెడ్డి ఇతర అగ్రకులాలకు చెందిన వారిని పక్క రాష్ట్రం నుంచి తీసుకువచ్చి నియమిస్తున్నారు .ఇదేమి న్యాయమని తెలంగాణ అమరవీరుల ఆత్మలు ఘోషిస్తున్నాయి మేము ఎవరి కొరకు ఈ ఉద్యమం చేశామా అని!.

రాజకీయంగా చూస్తే కొన్ని అగ్ర కులాలలో ఒకే ఇంటి నుంచి ఇద్దరు,ముగ్గురు ,నలుగురు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.తెలంగాణ లొ ప్రజా స్వామ్యం ఒక 25 నుంచి 30 కుటుంబాల చేతిలో బంది అయ్యింది బీసీ ల లోని134 కులాలలో 115 కులాలు నేటికి అసెంబ్లి గడప తొక్క లేదు.వీరు మాత్రం పుష్కలము గా పదవులు అనుభవిస్తున్నారు

ఇక పోస్టింగ్ ల విషయానికి వస్తే హైదరాబాద్ లో అన్ని ముఖ్యమైన పదవులన్నీ అగ్ర కులాల ల కే.మిగతా వర్గాలకు అప్రాధాన్యత పోస్ట్ లే.

రాహుల్ గాంధీ గారు మాట్లాడితే సామాజిక న్యాయం ,ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి ఉద్యోగాలు ,రాజ్యాధికారము లొ భాగస్వామ్యం అంటూ ప్రతి సభలో తెగ మాట్లాడుతుంటారు .మరి వారి పాలనలో ఉన్న తెలంగాణలో 90 శాతం ఉన్న బలహీన వర్గాలకు వారి ప్రభుత్వము లో ఏమాత్రం ప్రాతినిధ్యం ఉన్నదో సామాజిక న్యాయం అమలు ఎలా అమలు జరుగుతుందో పై పట్టిక ల ద్వారా గమనించగలరని కోరుతున్నాము.తక్షణం బిసి లు, బహుజనులు ఏకమై అన్ని నామినేటడు పదవులకు కూడా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమించాలి .రాష్ట్ర ప్రభుత్వం ఇంకా 20 నుంచి 25 సంస్థలకు నియామకాలు జరపాలి కనీసం వీటిలో నైనా 100 % బహుజనులకు ఇవ్వాలని కోరుతున్నాము.

75 సంవత్సరాల రాజ్యాంగ పాలనలొ బీసీలకు న్యాయం జరగదనె విషయం స్పష్టమైనది .గత ప్రభుత్వంలో ఈ అగ్ర కులాలే అన్ని పదవులు అనుభవించరు.ఇప్పుడు వీరే మరి బిసి లకు విముక్తి లేదా?ఇప్పటికైనా బీసీలు కళ్ళు తెరిచి తాము ఓటు ఎవరికి వేస్తున్నాము ,ఎందుకు న్యాయం జరుగుతలేదని విషయాన్ని గమనించాలి .రాబోయే ఎన్నికల్లో బీసీలు ఏకమై తమ సత్తా చాటి రాజ్యాధికారం సాధించుకోవాలి. అప్పుడే వీరి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది. లేనట్లయితే వీరు బానిసలుగా బతకాల్సిందే.బిసి ఇంటలెక్చువల్ ఫోరం చైర్మన్ చిరంజీవులు, జస్టిస్ ఈశ్వరయ్య, ప్రొఫెసర్ తిరుమలి, తెలంగాణ విద్యార్థి నిరుద్యోగ యువజన జేఏసీ చైర్మన్ అశోక్ , ఓ బి సి జాక్ చైర్మన్ డాక్టర్ అవ్వారు వేణు కుమార్, ఏఐఓబిసిస్ ఏ వ్యవస్థాపకులు జి.కిరణ్ కుమార్ అడ్వకేట్ జేఏసీ యేషాల శ్రావణ్ కుమార్, పిడికిలి రాజు, కె వి గౌడ్, కొండల్ గౌడ్, ఘోర శ్యాంసుందర్, చెన్న శ్రీకాంత్, మహిళా నాయకురాలు ఉపేంద్ర, ఉస్మానియా విద్యార్థి జేఏసీ వీరమల్లు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## కొంచెం ఇష్టం.. కొంచెం కష్టం.. భారత్ ఫ్రెండే.. బట్ కండిషన్స్ అప్లై అంటన్న యూఎస్!

అమెరికాతో భారత్ బందం కొంచెం ఇష్టం.. కొంచెం కష్టంగా మారింది. ఓవైపు మిత్రుడంటూనే.. ఆంక్షల కొరడా ఝులిపిస్తోంది అమెరికా. ఓవైపు చైనాను ఢీకొట్టాలంటే అమెరికాకు కనిపిస్తున్న బుల్లెట్ పాయింట్ బారతే. అందుకే అమెరికా ఫస్ట్ విధానంతో ఆంక్షలు కురిపిస్తూనే.. డిఫెన్స్ డీల్‌తో మనకు దగ్గరయ్యే ప్రయత్నం చేస్తోంది. మరి అమెరికా ఆడుతున్న గేమ్‌లో భారత్ ఎలాంటి వ్యూహంతో ముందుకెళుతోంది..? అన్నదీ హాట్ టాపిక్‌గా మారింది.

2025 ఫిబ్రవరి 13న భారత ప్రధానిమంత్రి నరేంద్ర మోదీ వాషింగ్టన్‌లో అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్‌ను కలిసినప్పుడు.. మేక్ ఇండియా గ్రేట్ అగైన్ అనే లెవల్లో ఆలింగనాలు, చర్చలు జరిగాయి. కానీ అమెరికా స్నేహం వెనుక ట్రేడ్ టారిఫ్‌లు, ఇమిగ్రేషన్ డ్రామాలు, చైనాతో ఛాలెంజ్‌లు మనల్ని ఆలోచనలో పడేశాయి. భారత్ మిత్రదేశమే..




బట్ రూల్స్ ఫాలో కావాల్సిందే అంటూ ట్రంప్ బిజినెస్ స్ట్రోక్ ఇచ్చాడు. భారత్‌పై 26% రెసిప్రోకల్ టారిఫ్‌లు ప్రకటించాడు. గతంలో 3-4% మాత్రమే ఉన్న సుంకం.. ఇప్పుడు ఆకాశాన్ని తాకే పరిస్థితి. ఈ సుంకాల ఎఫెక్ట్‌కు ఐటీ, ఫార్మా, టెక్స్‌టైల్స్ ఎగుమతులు కుదేలయ్యాయి. కానీ, ఇక్కడే ట్విస్ట్ దాగుంది. ప్రధాని మోదీ అమెరికన్ ఆయిల్, గ్యాస్ ఇంపోర్ట్‌లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి, టారిఫ్ టెన్షన్‌ను కొంత సమతుల్యం చేశారు%ౌ %సుంకాల ఎఫెక్ట్ భారత్‌పై ప్రభావం చూపుతున్నా.. అమెరికా-భారత్ మధ్య రక్షణ సహకారం ఊపందుకుంది. 2025 ఫిబ్రవరిలో ప్రారంభమైన అమెరికా-యూఎస్ రక్షణ ఒప్పందం.. భారత్ డిఫెన్స్‌ను మరింత బలోపేతం చేస్తోంది. చైనా డ్రాగన్‌ను ఢీకొట్టాలంటే.. భారత్‌తో జట్టు కట్టాలన్నదే ట్రంప్ వ్యూహం. ఇందులో భాగంగా అమెరికా నుంచి 8 బిలియన్ల డాలర్ల విలువైన రక్షణ దిగుమతులతో భారత సైన్యం అప్‌గ్రేడ్ అవుతోంది. అలాగని అప్పుడే సంబరపడలేం. అమెరికా ఎజెండాకు భారత్ పూర్తిగా లొంగిపోకూడదంటున్నారు నిపుణులు. ఆయుధాలు ఇస్తాం, కానీ మా రూల్స్ పాటించాల్సే అంటున్న ట్రంప్ మన స్వేచ్ఛను లాగేసే అవకాశం ఉంది. ఇక్కడ భారత్ అప్రమత్తంగా ఉండాలంటున్నారు అంతర్జాతీయ నిపుణులు.

# రైతులకు విన్నుదన్నుగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - ఇల్లంద మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి

నమస్తే హైదరాబాద్ :
తెలంగాణ రాష్ట్రంలో రైతులకు వెన్నుదన్నుగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని ఇల్లంద మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఊకల్ గ్రామంలో పిఎసిఎస్, ఎర్రగుంట తండాలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పిస్తూ బోనస్ కూడా ఇవ్వడం సంతోషకరమన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు శ్రేయస్సే లక్ష్యంగా పరిపాలన కొనసాగిస్తున్నారని వ్యాఖ్యానించారు. పండించిన ధాన్యాన్ని విక్రయించడానికి రైతులకు సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు టోకెన్ ప్రకారం కాంటాలను పెట్టాలన్నారు. నిర్వాహకులు, రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే సహించేది లేదన్నారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, ఏపీఎం కిరణ్ కుమార్, పాలకుర్తి సోమేశ్వరాలయ చైర్మన్ రామకృష్ణ చార్యులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, హరినాథ్, శ్రీను, రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# తూర్పు జర్నలిస్టుల నిరాహార దీక్షలకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు



నమస్తే హైదరాబాద్ : :తూర్పు జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షలకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సంపూర్ణ మద్దతు ప్రకటించింది.రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కర్ణాకర్,కార్యదర్శి ప్రమోద్ కుమార్,ఉమ్మడి జిల్లా కన్వీనర్ పులి శరత్ కుమార్,జాతీయ నాయకులు యాంసాని శ్రీనివాస్,జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్,రడపాక ప్రదీప్ దీక్ష శిబిరాన్ని సందర్శించి దీక్షలో కూర్చున్న జర్నలిస్టులకు పూలమాలలు వేసి మద్దతు ప్రకటించారు.అనంతరం మాట్లాడుతూ ఎంతో కాలంగా రెండు పడక గదుల ఇళ్ల కోసం ఎదురు చూసిన జర్నలిస్టులకు నిరాశే మిగిలింది. అసెంబ్లీ ఎన్నికలకు ముందే తూర్పు పరిధిలోని అర్హులందరికీ కేటాయిస్తున్నట్లు బిల్డప్ ఇచ్చి తర్వాత తుస్సుమనిపించారు.అప్పటి మంత్రి కేటీఆర్ తో ప్రారంభోత్సవం చేయించడంతోపాటు కొందరికి ఇళ్లను కేటాయించిన అధికారులు, నాయకులు ఆ తర్వాత చేతులెత్తేశారు.అయితే నాయకుల మెప్పుకోసం ఇళ్ల కేటాయింపులో జాప్యం తగదంటూ సూచించారు.జర్నలిస్టులు చేపట్టిన నిరాహార దీక్షకు మద్దతుగా నిలిచారు.పాత్రికేయుల తోపాటు వారు కూడా కొద్ది సేపు దీక్షలో పాల్గొన్నారు.తూర్పు జర్నలిస్టులకు వెంటనే డబుల్ బెడ్ రూంలు కేటాయించాలని కోరారు.అయితే నిర్వహణ లేకపోవడంతో రెండు పడక గదుల ఇండ్లు పోకిరీలు,మందుబాబులకు అడ్డాగా మారాయి. అందులో ఉన్న ఫర్నీచర్ ధ్వంసం చేయడంతో పాటు కిటికీలు,తలుపులు ఎత్తుకుపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ తో ఎన్నో సంవత్సరాల కాలంగా పోరాటం చేస్తున్న వరంగల్ తూర్పు జర్నలిస్టులకు దేశాయిపేట డబుల్ బెడ్ గృహాలు కేటాయించాలన్న న్యాయమైన డిమాండ్ నెరవేరెందుకు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా సహకారం అందజేస్తుందని చెప్పారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం జర్నలిస్టులకు తక్షణమే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని,ఎల్లప్పుడూ జర్నలిస్టులను కంటికి రెప్పలా కాపాడుకోవడమే కాకుండా ఎక్కడి వరకు అయినా వెళ్లి కొట్లాడడానికి సిద్ధంగా ఉన్నామని వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్ అన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల నిరాహార దీక్ష రెండో రోజు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా నాయకులు మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్ మాట్లాడుతూ పార్టీలు మారిన,పాలకులు మారిన, మారని జర్నలిస్టుల పరిస్థితి.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన యొక్క నిధులు,కేంద్ర నిధులతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కట్టించి మేము కట్టించామని గొప్పగా చెప్పుకుంటున్నారు,కేంద్ర ప్రభుత్వ నిధులను ఈ రకంగా నిర్లక్ష్యం చేయడం సరికాదు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎంతో గొప్పలు చెప్పిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో జర్నలిస్టులకు కేటాయించినట్టు గొప్పగా చెప్పిన అప్పటి ఎమ్మెల్యే నరేందర్ పనితీరు విషయంలో శూన్యం.ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో స్థానిక ఎమ్మెల్యే మంత్రి హోదాలో ఉండి జర్నలిస్టులను చిన్నచూపు చూస్తూ వారికి కేటాయించకపోగా వారు చేస్తున్న నిరాహార దీక్షపై ఎటువంటి స్పందన లేకపోవడం వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు తలదించుకునే విషయం.అప్పటి టిఆర్ఎస్ ఇప్పటి కాంగ్రెస్ స్వార్థపూరిత రాజకీయాల వలన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండ్లు ప్రస్తుతం మరమ్మతులు చేసుకోవాల్సిన పరిస్థితి ఉందని తెలిపారుఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడురి కరుణాకర్,కార్యదర్శి ప్రమోద్ కుమార్,ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ పులి శరత్ కుమార్,జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్,రడపాక ప్రదీప్,సీనియర్ పాత్రికేయులు జక్కు విజయ్, సూర్య ప్రకాశ్ ఈనాడు చిన్న బాబు సాక్షి టి నరేష్ సోటాల హరి టి వీ 9 పెరుమాళ్ళ మధు టీవీ 5 బండి రవి అజయ్ ఫోటో జర్నలిస్ట్ లు దాసరి శ్రీనివాస్ మాషుక్ ఇంద్ర రెడ్డి శ్రీహరి కమాటం వేణు జన్ను శ్యామ్ అశోక్ శంకర్ బండ్ల కరుణాకర్ తదితర నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

# సీఎల్పీ సమావేశంలో పాల్గొన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నమస్తే హైదరాబాద్ : :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధ్యక్షతన సిఎల్పీ సమావేశం నిర్వహించారు. హైదరాబాద్ శంషాబాద్ లోని నోవాటెల్ హోటలో నిర్వహించిన సీఎల్పీ సమావేశంలో మంత్రులు, ప్రభుత్వ విప్ లు,ఎంపీలు,ఎమ్మెల్యేలతో కలిసి వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పాల్గొన్నారు.ఈ సిఎల్పీ సమావేశంలో ప్రజాప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తీసుకొని వెళ్లాలని సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు.ఎస్సీ వర్గీకరణ,భూభారతి,సన్న బియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్లపై ప్రజలకు అవగాహన కల్పించడంపై సీఎం రేవంత్ రెడ్డి దిశా నిర్దేశం చేశారు.అనంతరం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్,సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,గృహ నిర్మాణాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ వర్గాలకు చెందిన మహిళా లబ్ధిదారులకు మొదటి విడతగా రూ.లక్ష విలువైన చెక్కులను అందజేశారు.



# ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన మహనీయుడు అంబేద్కర్

- ప్రపంచ దేశాల కీర్తి కిరీటం డాక్టర్ బిఆర్ అంబేద్కర్
- నల్లబెల్లిలో అంబరాన్ని అంటిన అంబేద్కర్ జయంతి సంబరాలు
- జ్ఞాన జ్యోతి స్ఫూర్తి యాత్రలో కదం తొక్కిన ఊరి జనం
- సబ్బండ వర్గాల సంఘీభావంతో దద్దరిల్లిన సభా ప్రాంగణం
- ప్రభుత్వం ఏప్రిల్ మాసాన్ని దళిత మాసంగా గుర్తించాలి






నమస్తే హైదరాబాద్ : మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిరావు పూలే,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఉత్సవాల జిల్లా కమిటీ చైర్మన్,ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ మాదిగ గ్రామం వర్ధన్నపేట మండలం నల్లబెల్లి విద్యానగర్ లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలు సోమవారం అర్ధరాత్రి వరకు సబండ వర్గాల సంఘీభావంతో నిర్వహించిన జ్ఞానజ్యోతి స్ఫూర్తి యాత్ర డప్పు చప్పుళ్ళ,డీజే పాటలతో జై భీమ్,జై అంబేద్కర్ నినాదాలతో శోభాయమానంగా సాగింది. సబండ వర్గాల ప్రజలు పిల్లాపాపలతో స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రపంచ కీర్తి కిరీటం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన విధానాలను అనర్గలంగ సుదీర్ఘ ప్రసంగాలు చేయడం,సభా ప్రాంగణం జై భీమ్ జై అంబేద్కర్ ముక్తకంఠంతో మహనీయుని స్మరించడంతో సభా ప్రాంగణం దద్దరిల్లింది.ఈ సందర్భంగా వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కళ్యాణపు దేవేందర్ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరికే పరిమితం కాదని ప్రపంచ దేశాలకు కీర్తి కిరీటం అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు యువత కృషి చేయాలని కోరారు.మహనీయుల ఉత్సవాల కమిటీ జిల్లా చైర్మన్ బిర్రు మహేందర్ మాదిగ బాబూ జగ్జీవన్ రామ్,మహాత్మ జ్యోతిరావు పూలే,బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ ఇతర అధికారుల సమన్వయ సహకారంతో విజయవంతంగా పూర్తి చేయడం మా గ్రామానికి గర్వకారణం అని కితబిచ్చారు. అనంతరం బిర్రు మహేందర్ మాదిగ జిల్లాలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఇన్చార్జిగా, ఉత్సవాల కమిటీ చైర్మన్గా ప్రజల గొంతుకగా సమర్థవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీరు మహేందర్ మాదిగ తో పాటు గోలి సుధాకర్ లను పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి మెమెంటాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కులాసంఘాల,వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు,మేధావులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

NH paper 16-04-25 (4).pmd 6 4/16/2025, 2:44 AM

# భారత రాజ్యాంగాన్ని మార్చడానికి కుట్రలు చేస్తున్న బీజేపీ

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజల్లో అవగాహన కల్పించడానికే యాత్ర

## గీసుగొండ మండల కో ఆర్డినేటర్,వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య





**నమస్తే హైదరాబాద్ :** :దేశంలోని బీజేపీ వంటి విచ్ఛిన్నకర శక్తులు భారత రాజ్యాంగాన్ని మార్చుడానికి చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకుపోవడానికి జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకోవడం జరిగిందని గీసుగొండ మండల కో ఆర్డినేటర్,వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. మంగళవారం మండలంలోని హ్రజ తండా, మచ్చాపూర్ గ్రామాల్లో నిర్వహించిన జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,పరకాల నియోజక వర్గ కో ఆర్డినేటర్ కూచన రవళి రెడ్డితో కలిసి గీసుగొండ మండల కో ఆర్డినేటర్,వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీజీ ఐడియాలజీని ముందుకు తీసుకుపోవడానికి,అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు.రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రజాస్వామ్య పరిరక్షణకై అందరూ ముందుకు రావాలని కోరారు.అహింస,శాంతి సిద్ధాంతాలను పాటిస్తూ రాజ్యాంగాన్ని రక్షించుకోవడానికి ప్రజాస్వామ్య పరిరక్షణకై అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తిని గాంధీజీ ఐడియాలజీని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఈ పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తుమ్మలపెల్లి శ్రీనివాస్,మాజీ ఎంపీపీ,టిపిసిసి జనరల్ సెక్రెటరీ బీమగాని సౌజన్య,నియోజక వర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూల వెంకన్న,మండల మహిళా అధ్యక్షురాలు జక్కుల సరిత,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చెరుకుపెల్లి సాంబరెడ్డి,బిసి సెల్ మండల అధ్యక్షుడు వజ్ర రాజు, కొమ్మాల దేవస్థాన చైర్మన్ కదారి రాజు,మాజీ ఏనుమాముల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల రుద్ర ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21న తెలంగాణ ఇంటర్ ఫలితాలు




**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో ఇంటర్ పరీక్షలు ముగించబడ్డాయి.ఇప్పుడు విద్యార్థులు ఫలితాలను కోసం ఆతృతగా ఎదురుచూస్తున్నారు.ఈ సమయంలో,విద్యార్థుల మనసులో టెన్షన్ పెరిగిపోతున్నది,అలాగే వారు ప్రశాంతంగా విరామం తీసుకోవాలని కోరుకుంటున్నారు.రాష్ట్రవ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రస్తుతం,పరీక్ష పత్రాల మూల్యాంకనాన్ని ప్రభుత్వం నిర్వహిస్తోంది.ఈ సంవత్సరం మూల్యాంకనంలో కొత్త విధానాన్ని అమలు చేస్తోంది.పరీక్ష ఫలితాలు విడుదలయ్యాక, ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రశ్నాపత్రాలను మరోసారి వేరిఫై చేయడం జరుగుతుంది.అలాగే,అధికారులు ఎలాంటి తప్పులు జరుగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.మొత్తం వాల్యుయేషన్, మార్కుల డిజిటలైజేషన్ వారం రోజుల్లో పూర్తి చేయాలని తెలుస్తోంది.తెలంగాణ ఇంటర్ బోర్డు ఏప్రిల్ 21న ఇంటర్ ఫలితాలను విడుదల చేయడానికి అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తుంది. ప్రతిసారి ఇంటర్ ఫలితాలు విడుదల చేసిన తరువాత,రీ వాల్యుయేషన్‌కు అవకాశం ఉంటుంది. దీని కోసం ప్రతి సబ్జెక్టుకు 600 రూపాయలు వసూలు చేయబడతాయి.విద్యార్థులు తమ ఫలితాలను https://tgbie.cgg.gov.in లింక్ ద్వారా చెక్ చేసుకోవచ్చు. వాట్సప్ ద్వారా కూడా ఫలితాలను పొందడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది.

# పాకిస్థానీ చేతిలో ఇద్దరు తెలంగాణ వాసుల హత్య.



**నమస్తే హైదరాబాద్ :** దుబాయ్‌లో ఓ పాకిస్థానీ యువకుడి చేతిలో తెలంగాణకు చెందిన ఇద్దరు యువకులు దారుణ హత్యకు గురయ్యారు. వారు పనిచేస్తున్న బేకరీలోనే అతి దారుణంగా నరికి చంపాడు. ఈ దాడిలో మరో ఇద్దరు తెలుగు వ్యక్తులు గాయపడ్డారు. ఈ ఘటనపై కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించి విదేశాంగ మంత్రికి లేఖ రాశారు. ఈ విషయంలో చొరవతీసుకుని మృతదేహాలను వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావడంలో సహకరించాలని కోరారు.

దుబాయ్‌లో తెలంగాణకు చెందిన ఇద్దరు తెలుగు యువకులు నిర్మల్ జిల్లాకు చెందిన అష్టపు ప్రేమ్‌సాగర్, నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ దారుణ హత్య తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఈ విషయంపై విదేశాంగ మంత్రి జైశంకర్‌తో మాట్లాడనని తెలిపారు. మృతుల కుటుంబాలకు పూర్తి మద్దతు ఇస్తామని కేంద్ర మంత్రి, మృతదేహాలను త్వరగా స్వదేశానికి రప్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని విదేశాంగ శాఖ కార్యాలయ అధికారులకు సూచించారు. ఈ విషయంలో కేంద్రమంత్రి జైశంకర్ ఇచ్చిన మద్దతు, సహాయానికి మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణకు చెందని ఇద్దరు వ్యక్తులు బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లారు. అయితే వారు పని చేస్తున్నచోటే ఓ పాకిస్థానీ యువకుడు ఇద్దరిని కత్తితో పొడిచి చంపడం కలకలం రేపుతోంది. నిర్మల్ జిల్లా సోన్ ప్రాంతానికి చెందిన ప్రేమ్ సాగర్(40), నిజామాబాద్ జిల్లాకు చెందిన శ్రీనివాస్ దుబాయ్ లోని ఓ బేకరీలో పనిచేస్తున్నారు. అదే బేకరీలో పనిచేస్తున్న ఓ పాకిస్థానీ యువకుడు మతవిద్వేషంతో వీరిద్దరిని అత్యంత దారుణంగా నరికి చంపాడు. ఈ దాడిలో మరో ఇద్దరు తెలుగు వ్యక్తులు గాయపడిట్లు తెలుస్తోంది. గత శుక్రవారం(ఏప్రిల్ 11) ఈ ఘటన జరగ్గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తెలంగాణ యువకులపై జరిగిన దాడిని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి తీవ్ర ఖండించారు. ఈ విషయంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్‌కు కిషన్ రెడ్డి లేఖ రాశారు.

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభ్యర్థనపై విదేశాంగ మంత్రి జైశంకర్ వెంటనే స్పందించారు. దుబాయ్ లోని భారత కాన్సులేట్ అధికారులు.. 'బుర్ దుబాయ్ పోలీస్ స్టేషన్'ను సందర్శించి కేసు వివరాలను తెలుసుకున్నారు. ఏప్రిల్ 11, 2025 నాడు ఈ ఘటనకు సంబంధించి.. ఉద్దేశపూర్వక హత్య కేసుగా నమోదు చేసినట్ల స్థానిక పోలీసులు భారత ప్రభుత్వ అధికారులకు తెలియజేశారు. మోడ్రన్ బేకరీలో పనిచేస్తున్న ఓ పాకిస్థానీ వ్యక్తి.. ఇద్దరు తెలంగాణ వ్యక్తులను అత్యంత దారుణంగా హతమార్చాడు. ఈ ఘటనలో మరో ఇద్దరిని గాయాలైనట్లు భారత కాన్సులేట్ అధికారులకు పోలీసులు వివరించారు. ఆ వెంటనే మృతదేహాలను స్వదేశానికి పంపించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తామన్నారు. తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని భారత కాన్సులేట్ అధికారులు.. అక్కడి విచారణాధికారులకు సూచించారు.

# హెడ్ కానిస్టేబుల్ జయరాజు కు భారత్ సేవా రత్న జాతీయ అవార్డు



**నమస్తే హైదరాబాద్ :** :పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు కు ప్రతిష్టాత్మక భారత్ సేవా జాతీయ అవార్డు దక్కింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మనం ఫౌండేషన్ డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జయరాజు చేస్తున్నటువంటి సామాజిక సేవలను గుర్తించి బ్లడ్ డోనర్,బ్లడ్ మోటివేటర్ గా భారత్ సేవరత్న నేషనల్ అవార్డు 2025 అందుకున్నారు.రక్తదానం చేయడం, చేయించడం,ప్రతి నెల ప్రతి పండుగకు ఒక నెలకు సరిపడా బియ్యం,నిత్యవసర సరుకులు ఒక బీద కుటుంబానికి అందించడం జరుగుతుందని తెలిపారు.తను విధులు నిర్వర్తిస్తున్న పరిసర ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పెద్ద బాలశిక్ష పుస్తకాన్ని ఇప్పటివరకు దాదాపుగా 20 స్కూల్లో ఇవ్వడం జరిగిందన్నారు.విధులు నిర్వర్తిస్తున్న పోలీస్ స్టేషన్ ఏరియాలలో ప్రమాదవశాత్తు మరణించిన వారి యొక్క బంధువుల అనుమతి తీసుకొని ఇప్పటివరకు దాదాపుగా 17 మందికి ఐ బ్యాంకుకు కండ్లు దానం చేయించడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 20 నుండి 30 కిలోమీటర్లు సైకిల్ తొక్కుకుంటూ తన ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఇతరులకు సలహాలు తగు సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు.డ్యూటీలో హానెస్ట్ గా ఉండి పై అధికారుల మన్ననలు పొందడం జరిగింది. అదేవిధంగా పలు స్వచ్ఛంద సంస్థల నుండి పలుమార్లు అవార్డ్స్ అందుకున్నట్లు జయరాజు తెలిపారు.

# ఇక కొలువుల జాతర మొదలు - తెలంగాణ లో భారీగా ఉద్యోగాలు

**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణలో నిరుద్యోగ యువత ఎదురు చూస్తున్న ఉద్యోగ ప్రక్రియలు మళ్లీ ప్రారంభం కానున్నాయి. గత ఏడాది నుంచి ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని కేంద్రంగా చేసుకుని నిలిపివేసిన ప్రభుత్వ నోటిఫికేషన్లు ఇప్పుడు ఒకదాని వెంట ఒకటి వెలువడనున్నాయి. గతంలో విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌ను రీషెడ్యూల్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఇందుకోసం ముఖ్యమంత్రితో పాటు మంత్రుల బృందం ప్రత్యేకంగా సమావేశమై స్పష్టమైన కార్యాచరణ రూపొందించనుంది.

ఎస్సీ వర్గీకరణ చట్టంతో ఆగిన ప్రక్రియతెలంగాణ ప్రభుత్వం 2024-25 సంవత్సరానికి సంబంధించి పెద్ద ఎత్తున ఉద్యోగాల భర్తీకి ముందుగానే ప్రణాళిక రూపొందించింది. మొత్తం 20 నోటిఫికేషన్లను జారీ చేసి, విభిన్న శాఖల్లో నియామకాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఆ సమయంలో షెడ్యూల్డ్ కులాల ఉపవర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు తీర్పు రావడంతో కొత్త నోటిఫికేషన్లను నిలిపివేసింది. ఫలితంగా సెప్టెంబర్ 2024 నుంచి నియామక ప్రక్రియ పూర్తిగా నిలిచిపోయింది.ఇప్పుడు క్లారిటీ%ా% మరింత స్పీడుగా నియామకాలు! ఇప్పుడు ఎస్సీ వర్గీకరణ చట్టంపై స్పష్టతకు రావడంతో, ఆ నిర్ణయాన్ని కేంద్రంగా చేసుకుని రోస్టర్‌ను ఫిక్స్ చేసి, నియామక ప్రక్రియను మళ్లీ ప్రారంభించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యంగా గడచిన ఏడాది కాలంలో అనేక శాఖల్లో ఉద్యోగులు రిటైర్ అవడంతో ఖాళీలు మరింతగా పెరిగాయి. ఈ పెరిగిన ఖాళీలను పరిగణనలోకి తీసుకుని అప్‌డేటెడ్ జాబ్ క్యాలెండర్‌ను రూపొందించనున్నారు.

ఈ నెలాఖరులో రెండు కీలక నోటిఫికేషన్లుఈ నెలాఖరులోగా తొలి విడతగా రెండు పెద్ద నోటిఫికేషన్లు విడుదలయ్యే అవకాశం ఉంది. మహిళా, శిశు సంక్షేమ శాఖలో 14,236 అంగన్‌వాడీ ఉద్యోగాలు, హెల్త్ డిపార్టుమెంట్‌లో 4 వేలకు పైగా పోస్టుల కోసం నోటిఫికేషన్లు విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఆర్టీసీలో మూడు వేలకుపైగా పోస్టులకు ఇప్పటికే అనుమతి లభించిందని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ వెల్లడించారు. ఈ మూడు విభాగాలనూ మొదటి విడతలో పూర్తి చేసి యువతకు కొలువులు కల్పించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, ఏప్రిల్‌లో పోలీసు విభాగంలో నియామక ప్రక్రియ మొదలవ్వాలి. మేలో గ్రూప్-2 నోటిఫికేషన్, జూలైలో గ్రూప్-3 నోటిఫికేషన్ రావాల్సి ఉంది. అలాగే ఫిబ్రవరిలో షెడ్యూల్ చేసిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నోటిఫికేషన్ కూడా వాయిదా పడింది. ఇవన్నీ ఎస్సీ వర్గీకరణ కారణంగా ఆలస్యమయ్యాయి. ఇప్పుడు వీటిని మళ్లీ షెడ్యూల్ చేయనున్నారు. అలాగే గురుకుల, సింగరేణి కాలరీస్, ఇంజినీరింగ్ విభాగాల్లో నియామకాలు కూడా త్వరలోనే ప్రకటించే అవకాశం ఉంది

# సినిమా




## ఎన్టీఆర్ ఎందుకు సన్నగా అయ్యారు..

కొన్ని రోజులుగా వార్ 2 చిత్రీకరణలో పాల్గొంటున్నారు జూనియర్ ఎన్టీఆర్. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈసినిమా పై ఇప్పటికే భారీ హైప్ నెలకొంది. అంతేకాకుండా ఇందులో బీటౌన్ స్టార్ హృతిక్ రోషన్ సైతం ముఖ్య పాత్ర పోషిస్తున్నారు. మరోవైపు డైరెక్టర్ ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో డ్రాగన్ మూవీ స్టార్ట్ చేశారు తారక్. ఈనెలలోనే ఈ మూవీ షూటింగ్ లో జాయిన్ కానున్నారు. అయితే ఇటీవల ఓ కమర్షియల్ ప్రకటనలో కనిపించిన తారక్ లుక్స్ చూసి షాకయ్యారు ఫ్యాన్స్. దేవర సినిమా తర్వాత పూర్తిగా సన్నబడి.. అసలు ఊహించని లుక్ లో ఎన్టీఆర్ కనిపించడంతో ఫ్యాన్స్ ఆశ్చర్యపోయారు. అసలు తారక్ కు ఏమైందీ అనే సందేహాలు సైతం వ్యక్తమయ్యాయి. అలాగే ఇటీవల మ్యాడ్ స్క్వేర్ సక్సెస్ మీట్.. కళ్యాణ్ రామ్ నటించిన అర్జున్ %ం/శీ% వైజయంతి మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్లోనూ ఎన్టీఆర్ పాల్గొన్నారు. అయితే తారక్ లుక్స్ పై మాత్రం విపరీతమైన సందేహాలు ఉన్నాయి. తాజాగా వీటన్నింటికి క్లారిటీ ఇచ్చారు కళ్యాణ్ రాణ్.ప్రస్తుతం కళ్యాణ్ రామ్ అర్జున్ %ం/శీ% వైజయంతి మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. కొన్ని రోజులుగా వరుస ఇంటర్వ్యూలలో పాల్గొంటున్నారు. ఈ క్రమంలోనే ఎన్టీఆర్ ఎందుకు సన్నగా అయ్యారు.. మీరేమైనా ట్రైనింగ్ ఇచ్చారా.. ? అని అడగ్గా.. ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఎన్టీఆర్ ఓ సూపర్ స్టార్. ఇప్పుడు ఆయన పాన్ ఇండియా స్టార్. నేషనల్ లెవల్ కు ఆయన స్థాయి చేరింది. దేశంలోనే టాప్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో సినిమా చేస్తున్నాడు. వాళ్లిద్దరికీ నేను సలహాలు ఇస్తానా..? నేను, తారక్ ఏం చేసినా సినిమా కోసమే.." అంటూ చెప్పుకొచ్చారు.

దేవర తర్వాత వార్ 2 చిత్రంలో నటిస్తున్న ఎన్టీఆర్ ఏప్రిల్ 22 నుంచి ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న సినిమా షూటింగ్ లో జాయిన్ కానున్నారు. ఇటీవల ఆయనకు సంబంధించిన ఫోటోస్ నెట్టింట వైరల్ కాగా..అందులో సన్నగా కనిపించారు. ఇక కళ్యాణ్ రామ్ నటించిన అర్జున్ %ం/శీ% వైజయంతి సినిమాలో సీనియర్ హీరోయిన్ విజయశాంతి కీలకపాత్ర పోషించారు.



## మామిడి పండు తిన్న వెంటనే వీటిని అస్సలు తినొద్దు..!



మామిడిపండు తిన్న తర్వాత తక్షణమే పెరుగు తినడం వల్ల కడుపులో గ్యాస్ సమస్య, తలనొప్పి లాంటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంటుంది. ఇది పొత్తికడుపులో ఒత్తిడి పెరగడం వల్ల తలెత్తుతుంది. పైగా దీన్ని అలవాటుగా చేసుకుంటే పేగు ఆరోగ్యానికి సమస్యలు తలెత్తే అవకాశముంది. అసహజమైన అజీర్ణం, వాయువు సమస్యలు వచ్చే అవకాశం ఉంది.నిమ్మ, నారింజ, ముసంబి వంటి పండ్లలో యాసిడిటీ ఎక్కువగా ఉంటుంది. ఇవి మామిడిపండుతో కలిస్తే శరీరంలోని %జూa% బ్యాలెన్స్‌ను గందరగోళం చేస్తాయి. ఇది జీర్ణవ్యవస్థలో అసమతుల్యతను కలిగించి మంట, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలకు కారణమవుతుంది. మామిడితో పాటు ఈ పండ్లను తినడం పూర్తిగా మానేయాలి.

మామిడిపండు తిన్న వెంటనే మసాలా అధికంగా ఉన్న వంటకాలను తినడం వల్ల కడుపులో మంట, ఎసిడిటీ, గుండెల్లో నొప్పి వంటి లక్షణాలు కనిపించొచ్చు. మామిడి తిన్న తర్వాత శరీరానికి చల్లదనం అవసరం.. కానీ మసాలా పదార్థాలు వేడితనం పెంచి సమస్యలు కలిగించవచ్చు. ప్రత్యేకంగా మసాలా భోజనాలను దూరంగా ఉంచడం మంచిది.కాకరకాయలో ఉండే కొంత చేదు పదార్థాలు మామిడిపండులో ఉండే తీపి ఆమ్లాలను సమతుల్యం చేయలేవు. ఇది కడుపులో అసమతుల్యతను కలిగించి అజీర్ణం, వికారం, వాంతులు వంటి సమస్యలకు దారితీస్తుంది. అలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలంటే ఈ రెండింటినీ కలిపి తినకుండా ఉండాలి.

చాలా మంది మామిడిపండు తిన్న వెంటనే కూల్ డ్రింక్ లు తాగుతారు. ఇది శరీరంపై హానికర ప్రభావాన్ని చూపుతుంది. కడుపు వెంటనే చల్లబడిపోవడం వల్ల జీర్ణశక్తి బలహీనపడుతుంది. ఇది జలుబు, దగ్గు, శ్వాస సంబంధిత ఇబ్బందులకు దారి తీస్తుంది. అందుకే మామిడి పండు తిన్న తర్వాత కూల్ డ్రింక్ ల నుంచి దూరంగా ఉండాలి. మామిడిపండులో సహజంగా నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. దీన్ని తిన్న వెంటనే నీరు తాగితే జీర్ణక్రియపై ఒత్తిడి ఏర్పడి వాంతులు, విరేచనాలు లేదా పొత్తికడుపులో వాయువు సమస్యలు రావచ్చు. కనీసం అరగంట పాటు నీరు తాగకుండా ఉండటం వల్ల ఈ రకమైన సమస్యలు నివారించవచ్చు.

## స్టన్నింగ్ ఫీచర్లో యూత్‌కి పిచ్చెక్కించేస్తున్న కరీజ్మా బైక్..



హీరో కరిజ్మా బైక్ కి మన దేశంలో మంచి డిమాండే ఉంది. స్టైలిష్ లుక్, అల్టిమేట్ ఫీచర్లతో యువకులను బాగానే ఆకర్షిస్తుంది. ఈక్రమంలో కంపెనీ కరిజ్మా ఎక్స్ఎంఆర్ బైక్ అప్ డేటెడ్ వెర్షన్ ను లాంచ్ చేసింది. రెండు వేరియంట్లలో ఈ కొత్త మోడల్ ను తీసుకొచ్చింది. వాటి పేర్లు 'టాప్', 'కాంబాట్ ఎడిషన్' . ఇవి రెండూ కూడా స్టాండర్డ్ కరిజ్మా ఎక్స్ఎంఆర్ కు మించిన యూనిక్ ఫీచర్లతో వచ్చాయి. పాత బేస్ వేరియంట్ ధర రూ. 1.81లక్షలు కాగా.. కొత్త రెండు వేరియంట్ల ధరలు రూ. 1.99లక్షలు, రూ. 2.01లక్షలు(ఎక్స్ షోరూం)గా ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2025 హీరో కరిజ్మా ఎక్సఎంఆర్ కు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..2025 హీరో కరిజ్మా ఎక్సఎంఆర్ ఫీచర్లు..

బేస్ వేరియంట్ కు ఎలాంటి మార్పులు చేయలేదు. అయితే టాప్, కాంబాట్ ఎడిషన్లకు మాత్రం ముందు వైపు యూఎస్డీ ఫోర్కు, కొత్త టీఎఫ్టీ డిస్ ప్లే, బ్లూటూత్ కనెక్టివిటీని అందించారు. వీటి సాయంతో ఎస్ఎంఎస్, కాల్ అలర్ట్స్ వీరు డిస్ ప్లేపై చూడొచ్చు. అలాగే బ్యాటరీ స్టేటస్, ఫ్యూయల్ ట్యాంక్ లెవల్, గేర్ పొజిషన్, టర్న్ బై టర్న్ నావిగేషన్ వంటివి కూడా చూడొచ్చు. రైడర్ కంఫర్ట్ కోసం వీటికి డిస్క్ బ్రేకులు ఇచ్చారు. ఇది డ్యూయల్ చానల్ ఏబీఎస్(యాంటి లాక్ బ్రేకింగ్ సిస్టమ్)ను కలిగి ఉంటుంది. రోడ్డుపై మంచి గ్రిప్ ఇచ్చేందుకు 17 అంగుళాల అల్లాయ్ వీల్స్ ను అందిస్తోంది. ఎల్ఈడీ హెడ్ లైట్లు, ఎల్ఈడీ డీఆర్ఎల్, మస్కులర్ ఫ్యూయల్ ట్యాంక్, స్ప్లిట్ సీట్ సెటప్ ను కలిగి ఉంటుంది. 2025 హీరో కరిజ్మా ఎక్సఎంఆర్ ఇంజిన్ సామర్థ్యం..ఇప్పటి వరకూ ఉన్న ఇంజిన్ నే కొత్త వేరియంట్లకు కూడా హీరో కంపెనీ కంటిన్యూ చేసింది. 210 సీసీ సింగిల్ సిలెండర్, లిక్విడ్ కూల్డ్ ఇంజిన్ ఉంటుంది. ఇది 25హెచ్పీ, 20ఎన్ఎం గరిష్ట టార్క్ ను ఉత్పత్తి చేస్తుంది. ఈ ఇంజిన్ 6 స్పీడ్ గేర్ బాక్స్ కు కనెక్ట్ చేసి ఉంటుంది.

## గుండు సున్నాతో వెనుతిరిగిన ప్రీతీ ప్లేయర్!



ఐపీఎల్ 2025 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్‌గా నియమితుడైన శ్రేయాస్ అయ్యర్ తన మాజీ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌పై ప్రతీకారం తీర్చుకోవాలనే ఉద్దేశంతో మైదానంలో అడుగుపెట్టాడు. అయితే, ఆ ఆశలు మొదటి ఓవర్‌లోనే చిగురించకుండానే చచ్చిపోయాయి. హర్షిత్ రాణా బౌలింగ్‌లో రెండో బంతికే అయ్యర్ డకౌట్ కావడంతో ఆయన పంజాబ్ జట్టు ఓటమికి ఓ చేదు ప్రారంభం ఇచ్చారు. గతంలో %ఖఖ=% తరపున 2024 టైటిల్‌ను గెలిపించిన శ్రేయాస్ అయ్యర్, మెగా వేలానికి ముందు జట్టును విడిచిపెట్టాడు. అయితే, అతను రిటెన్షన్ కోసం కోరిన రూ. 30 కోట్ల డిమాండ్‌ను కోల్‌కతా యాజమాన్యం తిరస్కరించడంతో వివాదం మొదలైంది. ఆ తర్వాత ఆయన్ని పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ మొత్తానికి కొనుగోలు చేసి, కెప్టెన్ బాధ్యతలు అప్పగించింది. ఈ పరిణామాల నేపథ్యంలో, %ఖఖ=%పై జరిగిన మ్యాచ్ ఆయకి అత్యంత కీలకంగా మారింది. కానీ, ఎవరూ ఊహించని విధంగా అయ్యర్ ఘోరంగా విఫలమయ్యాడు. 31వ మ్యాచ్ సందర్భంగా జరిగిన ఈ కీలక పోరులో, నాల్గవ ఓవర్‌లో హర్షిత్ రాణా రెండో బంతికే ప్రియాంష్ ఆర్యను అవుట్ చేశాడు. రెండు బంతుల తర్వాత, అయ్యర్ స్ట్రైక్‌కు వచ్చాడు. అతనికి వెలుపల పిచ్ అయిన ఒక బంతిని హర్షిత్ పంపగా, అయ్యర్ దానిని బౌండరీకి తరలించేందుకు ప్రయత్నించాడు. కానీ, అది విజయవంతం కాలేదు. బంతి బ్యాట్ యొక్క వెలుపలి భాగాన్ని మాత్రమే తాకి, డీప్ బ్యాక్‌వర్డ్ పాయింట్ వైపు వేగంగా ఎగిరింది. అక్కినుండి రమణ్‌దీప్ సింగ్ హెడ్-ఫస్ట్ డైవ్ చేస్తూ భూమికి అతి దగ్గరగా అద్భుతమైన క్యాచ్ పట్టి అయ్యర్‌ను పెవిలియన్‌కి పంపాడు. ఈ అవుట్ అనంతరం అయ్యర్ కేవలం రెండు బంతుల్లో డకౌట్ కావడంతో, అభిమానులు తీవ్రంగా నిరాశ చెందారు.తన మాజీ జట్టుపై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్న శ్రేయాస్ అయ్యర్‌కు ఆ అవకాశమే రాలేదు. తన డకౌట్ తర్వాత "శ్రేయాస్ అయ్యర్ %ఖఖ= ఖ% లియే ఖేల్నా ఆజ్ భీ నహీ భూలా" అంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో ఆయనను తీవ్రంగా ట్రోల్ చేశారు. %ఖఖ=% చేతిలో డకౌట్ మూలంగా, అయ్యర్‌పై ఒత్తిడి మరింత పెరిగింది. గత కాలంలో గొప్ప విజయాలు సాధించినప్పటికీ, గత జట్టు ఎదుట అతను చూపిన ప్రదర్శన అభిమానులను నిరాశపరిచింది. ఈ ఘట్టం అయ్యర్‌కు తగిన పాఠంగా మారుతుందా లేక మరింత విమర్శలు ఎదుర్కొంటాడా అన్నది ముందున్న మ్యాచ్‌లపై ఆధారపడి ఉంటుంది.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..